# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ. కామ్

గురువారం 02.07.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## అక్షరాల అడ్రస్ ఏది?



10

# అసలు కాంగ్రెసోళ్లకు మొండి 'చేయి'

## ఇట్లయితే మళ్లీ గెల్చుడు కష్టమే

### సీఎం రేవంత్ ఏకపక్ష నిర్ణయాలు

- మండి పడుతున్న నేతలు
- తాజాగా కాంగ్రెస్‌లో **గుట్ట చిచ్చు**



" యాదగిరి గుట్ట పాలకమండలి నిర్ణయంపై కోమటరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫైర్

వివరాలు 11లో



" రాజగోపాల్ అభిప్రాయంలోనే మెజార్టీ నేతలు



కె.ఆర్ ఉన్నమాట

కర్నాటక మాదిరి తెలంగాణలో సీఎం మార్పు నినాదం

అధిష్టాన తప్పుడు నిర్ణయాలతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గల్లంతే

ఇప్పటికైనా మేల్కోకపోతే హస్తవ్యస్తమే

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో కాంగ్రెస్‌లో అసమ్మతి జ్వాలలు అంటుకుంటున్నాయి. సీఎం రేవంత్‌కు టీపీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వడమే తప్పని నాడు చాలా మంది కాంగ్రెస్ నేతలు తప్పుపట్టారు.ఎందుకంటే ఆయనం కాంగ్రెస్ వాది కాదని,ఆయనకు కాంగ్రెస్ సిద్ధాంతాలు ఉండవని కేవలం రాజకీయ కోణమే ఆయనలో ఉంటుందని వాదించినవారు చాలా మంది ఉన్నారు.దీంతో కాంగ్రెస్ పార్టీతో ఆయనకు మేలు జరుగుతుందే తప్ప పార్టీకి నష్టమే జరుగుతుందని అప్పుడు ఆందోళన వ్యక్తం చేసినవారి వాదం ఇప్పుడు నిజమవుతున్నట్లుగానే పరిస్థితి ఉంది. మొదటి నుంచి రేవంత్ నిర్ణ యాలు నిజమైన కాంగ్రెస్ వాదులకు నచ్చడం లేదు.మొదటి నుంచి కాంగ్రెస్‌నే నమ్ముకున్న వారు క్రమక్రమంగా కనుమరుగవుతూ ఎన్నికల ముందు వచ్చినవారు, ఫార్టీ ఫిరాయింపులతో ఎమ్మెల్యేలుగా గట్టెక్కిన వారిదే ఇప్పుడు పార్టీలో,ప్రభుత్వంలో రాజ్యంగా మారిందనే విమర్శలు అనేకం ఉన్నాయి.

ఇంగ్లండ్‌తో తొలి టీ20

## వర్షార్పణం

రాణించిన అభిషేక్, అయ్యర్



**చెస్టర్ లీ స్ట్రీట్ :** భారత్-ఇంగ్లండ్ తొలి టీ20ని వరుణుడు అడ్డుకున్నాడు. ఐదు మ్యాచ్‌ల సీరిస్‌లో భాగంగా బుధవారం ఇక్కడ జరిగిన మొదటి టీ20 లో టీమిండియా ఇన్నింగ్స్ ముగిసిన అనం తరం భారీ వర్షం కురిసింది. ఆపై ఎంతకీ వర్షం తగ్గక పోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తూ అంపైర్లు నిర్ణయం తీసుకున్నారు. అంతకుముందు అభిషేక్ శర్మ (24 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 59) ధనాధన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టగా.. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (47 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 68) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఇక శివమ్ దూబే (21 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42 నాటౌట్) సత్తా చాటడంతో తొలుత భారత్ 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 189 పరుగులు చేసింది.

'అయోధ్య' పై

## నబీన్ మాట్లాడరేం?

బీజేపీ ముక్త్ భారత్‌ను ప్రజలు కోరుకుంటున్నారు

యాదగిరిగుట్ట అభివృద్ధి కోసమే కమిటీ

రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తాను


దీనిపై సీఎంతో మాట్లాడతా?: మహేశ్‌గౌడ్



**హైదరాబాద్, జూలై 1 :** బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాష్ట్ర పర్యటన అట్టర్ ఫ్లాప్ అయిందని టీపీసీసీ చీఫ్ మహ్హ?షగౌడ్ ఎద్దేవా చేశారు. అయోధ్య రామ మందిరంలో హుండీ కానుకల దోపిడీ గురించి ఆయన ఎందుకు మాట్లాడలేదు? కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలంటూ తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసినా.. ఎందుకు పట్టించుకోవడం లేదు? అని ప్రశ్నించారు. ప్రజలు ప్రస్తుతం బీజేపీ ముక్త్ భారత్‌ను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. గాంధీభవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో సీఎం రేవంత్ అన్నట్లుగా రాష్ట్రంలో 2034 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుం దన్నారు. బీజేపీ.. ఎన్ని పార్టీలతో కలిసి వచ్చినా తెలంగాణలో కాంగట?ప్రను ఓడించలేదని ధీమా వ్యక్తం చేశారు. కులం, మతం పేరుతో ఎంత రెచ్చగొట్టాలనుకున్నా ఇక్కడి ప్రజలు సంయమనం పాటిస్తారని అన్నారు. కేసీఆర్ చేసిన అప్పుల్ని తీర్చడానికే ప్రభుత్వం నానా తంటాలు పడుతుంటే.. కొత్తగా వీబీ జీరామ్‌జీ పేరిట కేంద్రం కొత్తగా భారం మోపడం సరికాదన్నారు. మూసీ ఆధునికీకరణ తొలి దశ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.7వేల కోట్లని, అందులో లక్షల కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. కాగా, యాదగిరిగుట్టను గొప్పగా తీర్చిదిద్దాలన్నది సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన అని, ఆ నేపథ్యంలోనే పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా కొందరు వ్యక్తులు, నిష్ణాతులతో ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేశారని తెలిపారు. దాన్ని రాజకీయ కోణంలో చూడాల్సిన అవసరం లేదన్నారు. భగవంతుడి దగ్గర ప్రాంతాలు ఉండవని, టీడీటీ పాలక మండలిలో తెలంగాణ వ్యక్తులు లేరా? అని ప్రశ్నించారు. మండలి నియామకంలో తనను సంప్రదించలేదంటూ రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తానని, ఈ అంశంపై తాను రాజగోపాల్‌రెడ్డితో మాట్లాడానని, సీఎంతోనూ మాట్లాడతానన్నారు. అక్కడి అవసరాల దృష్ట్యా కొన్ని నిర్ణయాలు తీసుకుంటామని, అన్నింట్లో అందర్నీ భాగస్వాములను చేయలేమని చెప్పారు.

# దేశంలో సాగు సంక్షోభం

- గత 12 ఏండ్లలో ఈసారే జూన్‌లో అతి తక్కువ వర్షపాతం
- జూలైలోనూ నిరాశే
- 25 శాతం తగ్గిన పంటల సాగు
- 315 జిల్లాలకు వర్షాభావ ముప్పు
- అన్నదాతల్లో ఆందోళన



## అన్నదాతల్లో ఆందోళన

వివరాలు 9లో

భారత వాతావరణ శాఖ ప్రకారం.. దేశంలో గత 12 ఏండ్లలో అత్యంత పొడి జూన్ నెలగా ఈ ఏడాది నమోదైనది. అలాగే 1901లో దేశవ్యాప్త వర్షపాత రికార్డులు ప్రారంభమైనప్పటి నుంచి ఇది ఐదవ అత్యం త పొడి జూన్ నెలగా నిలిచింది. భారత వాతావరణ శాఖ జూలైలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. ఇది ఈ ఏడాది పంటలు విత్తే ప్రక్రియ పురోగతిపై ఆందోళనలు పెంచుతున్నది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం వేసవి పంటలు సాగు చేసిన విస్తీర్ణం 2025 ఇదే కాలంతో పోలిస్తే దాదాపు 23 శాతం తగ్గింది.

# పసిడి ధర మరింత కిందికే!

**ఔన్స్ ధర 3,800 డాలర్లకు?**

**న్యూఢిల్లీ:** బులియన్ మార్కెట్ 'బేర్'మంటోంది. ప్రస్తుతం 4,100 డాలర్లకు చేరువలో ట్రేడవుతున్న ఔన్స్ (31గ్రాములు) మేలిమి బంగారం ధర త్వరలో 3,800 డాలర్లకు దిగివచ్చే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా. అయితే ఇది అమెరికా నిరుద్యోగం, వడ్డీ రేట్లపై ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ పసిడి ధర 3,800 డాలర్లకు వస్తే, భారత్‌లోనూ 10 గ్రాముల పసిడి ధర రూ.1.35 లక్షల నుంచి రూ.1.40 లక్షల మధ్య ట్రేడవుతుందని మార్కెట్ వర్గాల అంచనా. ఈ వార్తలతో ఆగస్టులో డెలివరీ ఇచ్చే 10 గ్రాముల పసిడి ధర బుధవారం ఎంసీఎక్స్‌లో రూ.1,701 నష్టపోయి రూ.1,40,830కి చేరింది. **వెండి రూ.5,000 అప్:** విలువైన లోహాలు బుధవారం మిశ్రమ ట్రెండ్‌ను కనబరిచాయి. ఢిల్లీ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత బంగారం ధర 10 గ్రాములపై రూ.1,300 తగ్గుదలతో రూ.1,44,500కు దిగివచ్చింది. కిలో వెండి మాత్రం మరో రూ.5,000 పెరిగి రూ.2.35 లక్షలకు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) పసిడి ధర ఒక దశలో 3,986 డాలర్లకు పడిపోగా.. సిల్వర్ 58 డాలర్లకు దిగివచ్చింది. ఇంటర్నేషనల్ మార్కెట్లో గోల్డ్ ధర వరుసగా నాలుగు నెలలుగా పతనమవుతూ వస్తోంది. జూన్‌లో 12 శాతం క్షీణించింది. 2008 తర్వాత ఇదే అతిపెద్ద నెలవారీ తగ్గుదల.



కుటుంబ వ్యవస్థలో వేగంగా మార్పులు ..

## కొత్త సవాళ్లు

10

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

### ప్రారంభించిన-రాజన్న సేవాసమితి చైర్మన్ మనాలి ఠాగూర్

**వాస్తవం : రామగుండం రూరల్**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు నూతన గృహ ప్రవేశ మహోత్సవం రాజన్న సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూరు ప్రారంభించడం జరిగింది. లబ్ధిదారులు చెవులజయసుధ-కైలాష్ దంపతులనూతనగృహంలోకి సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రవేశించారు. ఈశుభసందర్భాన్ని పురస్కరించుకుని రాజన్న సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్, గ్రామ సర్పంచ్ గద్దల విమల-రాజయ్య గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మనాలి ఠాగూర్ మాట్లాడుతూప్రతి పేదవారికి సొంత ఇల్లుండాలనే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు ఇందిరమ్మ గృహంను మంజూరు చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలుతెలుపుతున్నామని, వీరికి జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలుపుతూ,





సొంత ఇంటి కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ నూతన గృహ ప్రవేశ కార్యక్రమాల్లో రాజన్న సేవాసమితి చైర్మన్ మనాలి ఠాగూర్, గ్రామ సర్పంచ్ గద్దల విమల- రాజయ్య,కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి డిసిసి ప్రధాన కార్యదర్శి పూదారి సత్తయ్య గౌడ్,గ్రామ నాయకులు కోల రమేష్ గౌడ్, నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ కొలిపాక చంద్రారెడ్డి

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సహకారంతో సర్పంచ్ సిసి రోడ్డులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొలిపాక చంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎలక్షన్ లో ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగానే ఎన్ ఆర్ జీ ఎస్ నిధులతో ఐదు లక్షల సిసి రోడ్డు ప్రారంభించడం జరిగిందని, రాబోయే కాలంలో గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తక్షణమే పరిష్కారం చేస్తానని, ప్రజలకు గ్రామ సర్పంచ్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొలిపాక చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ బొడ్డు ఉమా రాణి-రమేష్,వార్డు సభ్యులు ఆవుల విజయపాల్ యాదవ్,మట్ట విష్ణు,



మాజీ సర్పంచ్ ధరణి మల్లేష్,ఎనగంటి దామోదర్ రావు,బొడ్డు రమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

### జిల్లాలో ఎరువులకు కొరత లేదు

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో

### ఆయిల్ పామ్ మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

దీర్ఘకాలిక ఆదాయం సమకూరే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పంటల వైవిధ్యం, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అలాగే రైతు వేదికలు, పీఏసీ ఎస్ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘ కాలం పాటు ఆదాయం సమకూరుతుందని వివరించారు. జిల్లాకు సరిహద్దులోని సిద్దిపేట జిల్లాలో నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. వెయ్యిపైగా ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్‌కు వ్యవసాయ శాఖ,ఉద్యానవన శాఖ, సహకార శాఖ, డ్రిప్, మొక్కలు పంపిణీ చేసే కంపెనీలు సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తున్నాయని తెలిపారు. జిల్లాలోని ఎల్లారె



డ్డిపేట, బోయినపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో కలిపి 34 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటామని వెల్లడించారు. గొల్లపల్లిలో రైతు రాజేందర్ రెడ్డి 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటారాని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో దృష్ట్యా రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని సూచించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు. యూరియా కావలసిన రైతులు ఫెర్టిలైజర్ యాప్‌లో తమ వివరాలు నమోదు చేసుకుని కొనుగోలు చేయాలని పిలుపు నిచ్చారు. రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద సహాయకులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, తహశీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో

## పుస్తెమట్టెల వితరణ



**వాస్తవం : ఇల్లంతకుంట**

రాజన్నసిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం తాళ్ళ పెల్లి గ్రామంలో పాడిరైతు బొల్లవేని నర్సయ్య మీనవ్వ కూతురు హాన్విక వెంకటేష్ వివాహానికి కరీంనగర్ డెయిరీ పుస్తెమట్టెలు అందజేసిన ఇల్లంతకుంట రూట్ సూపర్వైజర్ వెంకట్ రాంరెడ్డి .ఈసందర్భంగా వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చెపట్టిందని అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తేమట్టెలు అందజేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ వెంకట్ రాంరెడ్డి పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షు రాలు ఆబ్బు పద్మ నర్సింహా రెడ్డి సెక్రటరీ రాజి రెడ్డి డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల పైసల కోసం రోడ్డెక్కిన రైతులు



**వాస్తవం ; కోనరావుపేట**

వడ్ల పైసల కోసం బుధవారం మండలం కోనరావుపేటమండలం మల్కపేటలో రైతులు ధర్నా,రాస్తారోకో,ఆందోళన కార్యక్రమానికి దిగారు.గత రెండు నెలల క్రితం తాము విక్రయించిన వరి ధాన్యానికి సంబంధించిన డబ్బులు ఇప్పటి వరకు ఖాతాల్లో జమ కాకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రధాన రహదారిపై రైతులంత ఒక్కసారిగా బైఠాయించి నిరసన చేపట్టారు. ధాన్యం డబ్బులు వెంటనే చెల్లించాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. రెండు నెలలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, పెట్టుబడుల కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రాస్తారోకోతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న కోనరావుపేట పోలీసులు, రెవెన్యూ అధికారులు వెంటనే ఘటనస్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులతో మాట్లాడి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా బకాయిలు విడుదలయ్యేలా చూస్తామని అధికారులు గట్టి హామీ ఇవ్వడంతో రైతులు నిరసనను విరమింపిచారు.

### కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో

## పుస్తెమట్టెల వితరణ



**వాస్తవం : తంగళ్ల పల్లి**

రాజన్నసిరిసిల్లా జిల్లా తంగళ్ళపల్లి మండలం చింతల్ తానా గ్రామంలో పాడిరైతు మంత్రి గంగరాజం రెనవ్వ. కూతురు అఖిల వివాహానికి కరీంనగర్ డెయిరీ పుస్తేమట్టెలు అందజేసిన ఇల్లంతకుంట రూట్ సూపర్వైజర్ గుర్రం సతీష్ రెడ్డి ఈసందర్భంగా గుర్రం సతీష్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చెపట్టిందని అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తేమట్టెలు అందజేశామని తెలిపారు ఈకార్యక్రమంలో సూపర్వైజర్ సతీష్ రెడ్డి పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షు మల్లయ్య సెక్రటరీ అజయ్ .డైరెక్టర్లు పాల్గొన్నారు.

వాస్తవం



# రామగుండంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించేది ఎప్పుడు?

**2018 సెప్టెంబర్‌లో అనుమతి ఇచ్చిన కేంద్రం**

**అనువైన స్థలం చూపించని గత నేటి ప్రభుత్వాలు**

**2025 జనవరిలో కొత్త నిబంధన ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం**

**అనుమతినిచ్చిన కదలని జిల్లా యంత్రాంగం**

**వాస్తవం : గోదావరిఖని**

పెద్దపెల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వంద పడకల ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్ఐ) ఆస్పత్రి నిర్మాణం ముందుకు సాగడంలో అలసత్వం ఎందుకు జరుగుతుందని రామగుండం స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బుధవారం రోజున నిరసన తెలుపడం జరిగిందని పేర్కొన్నారు.అనంతరం రామగుండం స్వచ్ఛంద సంఘాల గౌరవ అధ్యక్షులు మద్దెల దినేష్ ఉపాధ్యక్షులు గోలివాడ చంద్రకళ లు మాట్లాడుతూ 2018 లోనే హాస్పిటల్ నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతి లభించినప్పటికీ గత బిఆర్ఎస్ సర్కార్ అనువైన స్థలం చూపించలేదని తదనంతరం 2022లో సమాధుల పక్కన చెత్త డంపింగ్ యార్డ్ స్థలాన్ని చూపించారని ఈ స్థలానికి రోడ్డు కనెక్టివిటీ లేకపోవడం వల్ల ఈఎస్ఐ అధికారుల బృందం రిజెక్ట్ చేయడం జరిగిందనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం 2023లో వచ్చిన ఈఎస్ఐ కొత్త నిబంధన ప్రకారం అనువైన స్థలాన్ని ఎంపిక చేయగా 2025 జనవరిలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసిందన్నారు.ఇప్పటివరకు పెద్దపల్లి జిల్లా యంత్రాంగం దీని నిర్మాణం గురించి పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.రామగుండం ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం విషయంలో నిర్లక్ష్యం చేయడం వల్ల ఆసుపత్రి నిర్మాణం కాకపోవడంతో అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలు తీవ్ర నిరాశలో ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఏదైనా ఒక సంస్థలో 10 మంది అంతకంటే ఎక్కువ మంది పని చేస్తే వారికి ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ ఈ ఎస్ ఐ వర్తింపజేస్తారని వారు పేర్కొన్నారు కార్మికుడు పొందే వేతనం లో 0.75 శాతం కార్మికుడి నుంచి 3.25 శాతం మేనేజ్మెంట్ నుంచి కలిపి మొత్తం నాలుగు శాతం ఈ ఎస్ ఐ కి జమ చేస్తారని వేతనంలో ఈ ఎస్ ఐ క్రింద డబ్బులు జమ చేసి కార్మికుడికి వారి కుటుంబ సభ్యులకు ఈ ఎస్ ఐ హాస్పిటల్ లో వైద్య సేవలు అందిస్తారు ఈఎస్ఐ రామగుండం బ్రాంచి పరిధిలో ఐదు జిల్లాలు వస్తాయని పెద్దపల్లి మంచిర్యాల్ జగిత్యాల కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలకు చెందిన సుమారు 60000 మందికి పైగా కార్మికులు వస్తారని వీరిలో ఈ ఎస్ ఐ డబ్బులు చెల్లించే ఎన్టిపిసి ఆర్ ఎఫ్ సి ఎల్ సింగరేణి సిమెంట్ ఫ్యాక్టరీ ప్రభుత్వ ప్రైవేట్ మెడికల్ కాలేజీలు షాపింగ్ మాల్స్ మున్సిపల్ కార్మికులు బీడీ కార్మికులు వీవింగ్ మిల్లు కార్మికులకు వైద్య సేవలు అందించాలన్నారు.ఇందుకోసం రామగుండం ఎన్టీపీసీ బసంత్ నగర్ మంచిర్యాలలో మాత్రమే ఈఎస్ఐ డిస్పెన్సరీలు కొంత నడుస్తున్నాయని జగిత్యాల సిరిసిల్ల కరీంనగర్ జిల్లాలకు చెందిన కార్మికులు ఎక్కడ కూడా ఈఎస్ఐ డిస్పెన్సరీలు ఏర్పాటు చేయకపోవడంతో వారు వైద్య సేవలకు నోచుకోవడం లేదన్నారు.ఒకవేళ ఈ జిల్లాలకు చెందిన వారు వైద్యం పొందాలంటే బసంత్ నగర్ లేక ఎన్టిపిసి వరకు వ్యయప్రయాసాలు కోర్చి వెళ్లక తప్పదం లేదన్నారు పెద్ద జబ్బులు వస్తే వరంగల్ నాచారం సనత్ నగర్ లోని హాస్పిటల్ మరియు ఈఎస్ఐ హాస్పిటల్ లకు రిఫరల్ మీద వెళ్తున్నారన్నారు.గతంలోనే ఐదు ఎకరాల స్థలం ఉంటేనే ఈ ఎస్ఐ హాస్పిటల్ నిర్మించవచ్చని నిబంధనలు మార్పు చేసి 2023లో కొత్త నిబంధనలు తీసుకొచ్చారని రామగుండం పట్టణంలో మూడు ఎకరాల 30 గుంటల స్థలం ఉంటె చాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం 2025 లో జనవరి 8న ఈ ఎస్ ఐ ఆస్పత్రి నిర్మాణానికి అనుమతించిందని ఇప్పటికీ ఏడాది దాటిన జిల్లా అధికార యంత్రాంగం రామగుండం ఈ ఎస్ ఐ




హాస్పిటల్ నిర్మాణం విషయంలో ఎందుకు ముందుకు కదలడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రికి కోసం నిధులు విడుదల చేసినా జిల్లా అధికార యంత్రాంగం ఎందుకు నిర్లక్ష్యం చేస్తూ అసంఘటిత కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని వారు విమర్శించారు.రామగుండంలో చుట్టు ప్రక్క ప్రాంతాల వేలాది మంది కార్మికులు ఉన్నప్పటికీ ప్రాథమిక హెల్త్ సెంటర్లు మినహా ఎలాంటి మెరుగైన వైద్య సదుపాయాలు లేక అనారోగ్య బాధపడే కార్మికులు హైదరాబాదు లాంటి దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చి ఇబ్బంది పడుతున్నారని కావున రామగుండంలో త్వరితగతిన ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని లేనియెడల రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఏకం చేసి పోరాడుతుందని ప్రజా ప్రతినిధులను ప్రభుత్వాన్ని అధికారులను వారు హెచ్చరించారు ఇంకా ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన కాంట్రాక్ట్ కార్మిక సంఘం నేత ఏం గౌస్ వైలెనిన్ అలాగే స్వచ్ఛంద సంఘాల సభ్యుల కంకటి రవి బిళ్ళ శ్రీదేవి సరిత లక్ష్మి కొండూ రమాదేవి కె సుశీల ఇమ్మడి శారద మేకల శోభా మండల శ్రీనివాస్ నజీర్ వికాస్ తో పాటు తదితరుల పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

**లింగాపురంలో దూసుకుపోతున్న పంచాయతీ పాలన**

**పాడైన బోర్లకు మరమ్మతులు మురుగు కాల్వలకు పూడికతీత**

**సర్పంచ్ మంగ , ఉపసర్పంచ్ నరేష్ చొరవ**

**చర్ల : వాస్తవం**

చర్ల మండలం లింగాపురం పంచాయతీలో పాలన పరుగులు పెడుతోంది.వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలకు పంచాయతీ నడుం బిగించింది.బుధవారం సర్పంచ్ గుగులోతు మంగ, ఉప సర్పంచ్ నరేష్ ఆధ్వర్యంలో గ్రామంలో పాడైపోయిన చేతిబోర్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. అలాగే వర్షపు నీరు నిలిచి రోగాలు ప్రబలకుండా డ్రైనేజీలను జేసీబీతో శుభ్రం చే



యిస్తున్నారు."ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటం, వానాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం మెరుగుపరచడమే మా ప్రథమ కర్తవ్యం" అని సర్పంచ్ మంగ స్పష్టం చేశారు. పంచాయతీ చొరవపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బిహెచ్ఎల్ ప్రాంతంలో ఆటో డ్రైవర్లకు అవగాహన

**ఆర్ సి పురం ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ**



**వాస్తవం : శేర్లింగంపల్లి**

బుధవారం భరతీయ విద్యా భవన్ పబ్లిక్ స్కూల్, బీ హెచ్ ఈఎల్‌కు వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులను ఆటోరిక్షాలలో రవాణా చేస్తున్న ఆటో డ్రైవర్లు మరియు యజమానులను ఆర్సిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వచ్చే ప్రాంతంలో నడిచే ఆటో,డ్రైవర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా, అనుమతించిన సీటింగ్ సామర్థ్యానికి మించి పాఠశాల విద్యార్థులను ఆటోల్లో తరలించవద్దని వారికి సూచించారు అలాగే, మద్యం సేవించి వాహన నడపరాదని నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులను తరలించినట్లు గుర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు.

# ముమ్మరంగా ఎస్ ఐ అర్ పరిశీలన కార్యక్రమం

**టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్**

**వాస్తవం : శేర్లింగంపల్లి**

కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో బూత్ లెవెల్ అధికారితో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ కమిటీ సభ్యులు ఓటర్ జాబితాను ఇంటి ఇంటికి వెళ్లి పరిశీలన ప్రక్రియలో పాల్గొన్నారు.పార్టీ ఆదేశానుసారం ప్రతి ఓటును పరిశీలించి ఓటర్ల ను కలసి ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వివరించారు.ఈ సందర్భంగా ఓటర్ యొక్క అనుమానాలను నివృత్తి చేశారు.మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సూచనతో వివిధ ప్రాంతల్లో బూత్ స్థాయి అధికారులకు ఓటర్లను సమన్వయం చే స్తూ పోలింగ్ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించే దుకు సహకరించాలని కోరారు.బీజేపీ జాతీయ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర మూడు రోజుల పర్యటనలో భాగంగా బెం గాల్ తరహా రాజకీయాలు తెలంగాణ రాష్ట్రంలో చేయాలని చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో అప్రమత్తమైన టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ ఎలాంటి ఆరోపణలకు అవకాశం ఇవ్వకుండా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ విజయవంతంగా ఎన్నికలు నిర్వహించిన కేరళం రాష్ట్రాన్ని ఎందుకు ఆదర్శంగా బీజేపీ తీసుకోవడం లేదో చెప్పాలని,బూత్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసినసమావేశంలో డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఓటర్ తన హ క్కును పూర్తిగా ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో కృత్రిమ అశాంతి నెలకొ



ల్పడానికి బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు.ఈ విషయాలను ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ వల్ల ఒక్కరూ కూడా తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు అన్ని విధాలా సిద్ధంగా ఉండాలని బూత్ కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో యువజన,విద్యార్థి సంఘాల నాయకులు,స్థానిక నేతలతో పాటుశ్రీను,అశోక్,శ్రీధర్,నిఖిల్‌పాల్గొన్నారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# నేను కుంగి కూలిపోతున్న..జాగ్రత్త బాస్

**ముస్సిపాలిటీ భవనం శిధిలావస్థతో**

**బిచ్చలూడుతున్న పట్టించుకోరా?**

**గత ఐదు సంవత్సరాలుగా కూలిపోతున్నానని**

**ముందస్తు సూచనలిస్తున్న పట్టించుకోరేం**

**వాస్తవం : మందమర్రి**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో రెండ దశాబ్దాల క్రితం ఆనాటి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చెన్నూరు ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు బోడ జనార్ధన్ హయాం లో..ఆయన చేతుల మీదుగా ప్రారంభించిన మందమర్రి ముస్సిపాలిటీ భవనం.నేటికి 23 వసంతాలను పూర్తి చేసు కుంది. మందమర్రి ముస్సిపాలిటీ 1/ 70 యాక్ట్ ఆధీనంలో ఉన్నందున ,ప్ర భుత్వం అధికారిక ఎలక్షన్లు నిర్వహింకున్న,, ముస్సిపాలిటీ చైర్మన్ ఒ కౌన్సిలర్లు చేయవలసిన అభివృద్ధి పనులను కేవలం ప్రభుత్వ అధికారులే భుజానేసుకుని ఇదే ముస్సిపాలిటీ భవ నం నుండి ప్రజా అభివృద్ధి , కార్యక్ర మాలను నిర్వహిస్తూ.. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా.. ఎన్నో ఉత్తమ సేవలు అందిస్తున్నారు. అలాంటి ఈ కాలం చెల్లిన భవనం నేడు ప్రమాదంలో పడింది. గత కొన్ని సంవత్సరాలుగా అధికారులు కూర్చుంటున్న అన్ని గదుల్లో..బిల్డింగ్ పైభా గంలో బిచ్చలూడుతున్నాయి. అంతే కాకుండా..పట్టణ మహి ళలకు సేవలు అందించే సిఆర్పి కూర్చుండే గది అదేవిధంగా రెవిన్యూ మేనేజర్ విధులు నిర్వహిస్తున్న గదిలో కింది భాగం కుంగుతూ గచ్చు మొత్తం నెర్రెలు వాసింది.ఇలా రోజుకో విధంగా ప్రమాద సూచనలు చేస్తూ.. అధికారుల్ని అదేవిధం గా వివిధ పనుల పై మున్సి పాలిటీ కార్యాలయానికి వెళుతున్న పట్టణ ప్రజల్ని భయ భ్రాంతులకు గురిచేస్తుంది. ఈ భవన నిర్మాణం చేపట్టి 23 సంవత్సరాలు పూర్తి చేసుకుని శిథిలావ స్థకు చేరుకుంది. ఇలాంటి ప్రమాదకర భవనంలో ప్రజా పాలన చేయడం అం త శ్రేయస్కరం కాదు. ఇప్పటికైనా..జిల్లా కలెక్టర్ అదేవిధంగా జిల్లా ముస్సిపాలిటీ అభివృద్ధి,భవనాన్ని నిర్మాణ అభివృద్ధి అధికారులు తక్షణమే బిల్డింగ్ స్థితిగతులను పరిశీలించి, నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయవలసిందిగా



పలువురు కోరుకుంటున్నారు.లేని పక్షంలో బిచ్చలూడు తున్న,కూలిపోతున్న,కుంగిపోతున్నానంటూ.. ముందస్తుగా ఎన్నిసార్లు సూచనలిచ్చినా..వినిపించుకోకుండా.. పెడచెవిన పెట్టినట్లయితే..ప్రజా శ్రేయస్సు పక్కనపెట్టి,భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని,పట్టణ మేధావులు,పలు పార్టీల రాజకీయ నాయకులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.

# కొత్తపేట ప్రజల చిరకాల కల సాకారం

**ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఆది శ్రీనివాస్**

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం కొత్తపేట గ్రామ ప్రజలు ఎన్నో సంవత్స రాలుగా ఎదురుచూస్తున్న కల సాకారమైంది కొత్తపేటవేము లవాడ నూతన బస్ సర్వీస్ ను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ వి ప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ బస్ సర్వీస్‌తో విద్యార్థులకు విద్యాసంస్థలకు చేరుకోవడం మ రింత సులభం కానుండగా, మహిళలు, వృద్ధులు, వ్యాపారు లు, భక్తులు ఇకపై రవాణా ఇబ్బందులు లేకుండా వేములవా డకు చేరుకునే సౌకర్యం కలిగింది.ప్రజల సమస్యలను తెలు సుకొని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడమే తన ల క్ష్యమని మరోసారి కార్యాచరణతో ఆది శ్రీనివాస్ నిరూపించా రు. నూతన బస్సు సర్వీసు మంజూరుచేసిన ఆది శ్రీనివాస్ కి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరు పతి, కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్,ఆత్మ వేములవాడ డివిజన్ కన్వీనర్ ముస్కు ముకుం ద రెడ్డి, సర్పంచ్ లు గండి నారాయణ, పులి సత్యం గౌడ్, గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఆర్టీసీ అధికారులు, గ్రామ స్తులు పాల్గొన్నారు.

**దర్గాను ముస్తాబు చేయించిన**

# వైస్ చైర్మన్ చిట్టి బాబు



**వాస్తవం : అందోల్**

ఆందోల్ జోగిపేట మున్సిపల్ 15 వ వార్డు పరిధిలోని విశే షమైన దర్గాను మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు ముస్తాబు చేయించారు. అనాదిగా ఆ దర్గాలోముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులు పవిత్ర మైన ఆ దర్గాకు రేపు గంధం సమ ర్పించడం అలాగే శుక్రవారం రోజున నైవేద్యం సమర్పించ డం జరుగుతుందని తెలుసుకొని వైస్ చైర్మన్ చిట్టిబాబు బు ధవారం నాడు మున్సిపల్ సిబ్బందితో దర్గా లోపల,బయట చుట్టూ పిచ్చిమొక్కలు తీసి వేసి దాన్ని చదువు చేయించారు అలాగే ముందు ఉన్న రోడ్లను శుభ్రంగా చేయించారు. ఈ విషయమై శానిటేషన్ శ్రీకాంత్ సిబ్బందికి చెప్పగానే వెంట నే స్పందించి పనులు చేయించినందుకు శ్రీకాంత్‌కు సిబ్బం దికి వైస్ చైర్మన్ చిట్టిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా పెండ్యాల గౌతం ఎంపిక

**అనుకువ గల వ్యక్తికి అధ్యక్ష పీఠం**

**పదవి పొందిన మొదటి రోజే సేవా కార్యక్రమాలు షురూ**

**లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పది రకాల సేవా కార్యక్రమాల నిర్వహణ**

**వాస్తవం : మందమర్రి**

మంచిర్యాల జిల్లా మందమర్రి మండల ముస్సిపాలిటీలో లైన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ పిలుపుమేరకు జులై 1 2006 నాడు 10 00 ఆక్టివిటీస్ ఇన్ డే సందర్భంగా.. మంచిర్యాల జిల్లా మం దమర్రి పట్టణ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటల నుండి 10 రకాల సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.1. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులను డాక్టర్ లక్ష్మి ప్రసన్న, డాక్టర్ దైసి లకు శాలువాతో సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు.2.నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం 3. 80 మందికి బీపీ,షుగర్ వంటి ఉచిత పరీక్షలు 4. బస్టాండ్ ఫ్లైఓవర్ క్రిం ద లైన్స్ క్లబ్ తరపున మూడు సిమెంట్ బెంచీలు ఏర్పాటు 5. పచ్చదనం కొరకు చెట్లు నాటే కార్యక్రమం 6. పేదవారికి పండ్ల పంపిణీ 7. వృద్ధులకు బిస్కెట్ ప్యాకెట్స్ ,వాటర్ బాటి ల్స్ పంపిణీ 8. సమాజ సేవలో ముందు అడుగులో ఉన్న మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు కు శాలువాతో



సన్మానం కార్యక్రమం 9. పోస్టు మ్యాన్ శంకర్ లింగకు శాలువాతో సన్మాన కార్యక్రమం 10. పరిశుద్ధ కార్మికు లచే 16వ వార్డులో చెత్తను తొలగించే కార్యక్రమం.ఈ సంద ర్భంగా లైన్స్ క్లబ్ డిస్టిక్ చైర్మన్ సొత్కు సుదర్శన్ రావు, ప్రెసి డెంట్ పెండ్యాల గౌతం చారి మాట్లాడుతూ..ప్రపంచ వ్యాప్తం గా అనేకమైన సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు పొంది ఉన్న ఏకైక సంస్థ లైన్స్ క్లబ్ ,ఇది ప్రపంచంలోని 210 దేశా లలో అనేక మైనటువంటి సేవా కార్యక్రమాలను కలిగి ఉన్న సంస్థ లైన్స్ క్లబ్ అని ఉచిత కంటి ఆపరేషన్లకు,సేవా కార్య క్రమాలకు అనుకొని విపత్తులు సంభవించినప్పుడు ముం దుండే ఏకైక సంస్థ ఈ కార్యక్రమంలో కొక్కుల మధు, డైరెక్ట ర్ బింగి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ డే సందర్భంగా జీవన్ రక్షా అవార్డు



**వాస్తవం : మోత్కూర్**

మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన మాతృదే వోభవ పితృదేవో భవ వ్యవస్థాపకులు కురుమేటి నవీన్ కి జీవన్ రక్షా 2026 అవార్డు సినీ రాజకీయ నాయకులు డా బాబూమోహన్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరి గింది గ్రామీణ ప్రాంతాల్లో నర్సింగ్ వృత్తి 10 సంవత్సరాలు గా పైగా చేస్తూ రక్త దాతగా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా అందిస్తున్న విశేష సేవలను గుర్తుంచి.ఈ పురస్కారం చేసినట్లు మేడిది సుబ్బారావు ట్రస్ట్ పీపుల్ మీడియా ఆధ్వ ర్యంలో అవార్డు అందజేశాము అని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా ఈటెల్ రాజేందర్ పార్లమెంట్ నెంబర్ మల్కాజిగిరి, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గౌడ సంఘం చైర్మన్ నాగరాజు గౌడ్, సుబ్బయ్య ట్రస్ట్ చై ర్మన్ వెంకట్రావు పీపుల్స్ మీడియా సభ్యులు డాక్టర్స్ సమాజ సేవకులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

## రైతులను ఆర్థికంగా బలోపేతం చేసిన

# ఘన చరిత్ర సహకార వ్యవస్థది

**గుండారపు కృష్ణారెడ్డి**

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అఖిల భారత సహకార వారోత్సవాల మూడవ రోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడంలో సహకార వ్యవస్థ కీలక పాత్ర పోషించిందన్నారు.ప్రతి సంవత్సరం జూన్ 29 నుంచి జూలై 6 వరకు సహకార వారోత్సవాలను నిర్వహిస్తూ, రైతులకు సహకార సంఘాల సేవలు,ప్రయోజనాలపై అవగాహన కల్పి స్తున్నామని తెలిపారు.రైతులు సహకార సంఘాలు,బ్యాంకు ల ద్వారా ట్రాక్టర్లు,హార్వెస్టర్లు,గొర్రెలు,బర్రెలు,పట్టు పురుగుల పెంపకం,వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన రుణాలను పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.సహకార సంఘాలు సాధించిన విజయాలను ప్రజ



లకు తెలియజేస్తూ, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి సహకార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఏడాది సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం ద్వారా సహకార స్ఫూర్తిని మరింత విస్తృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ నెవురి వెంకట నరసింహారెడ్డి, కోఆపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ అంజయ్య, సెక్రటరీ అజయ్ కుమార్, రైతులు బి.పేట మల్లేష్, ఎన్. పద్మారెడ్డి, బి.పేట దేవయ్య, గన్న కరుణాకర్, కంది శివ, శేషు, ఆర్. ఎల్లారెడ్డి, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో

# నేషనల్ డాక్టర్స్ డే



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట.**

ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లను శాలువా తో సన్మానించిన గ జ పయ్యావుల రామచంద్రం, సెక్రటరీ గుర్రాల రాజిరెడ్డి, ట్రెజరర్ వంగ శ్రీకాంత్ రెడ్డి, సభ్యులు నంది కిషన్, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, రాగుల మల్లారెడ్డి, రాగుల లింగారెడ్డి, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక మ్యాపింగ్ కార్యక్రమాన్ని

# పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**వాస్తవం : గోదావరిఖని**

భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రామగుండం మజీద్ టర్నింగ్ వద్ద నిర్వహించిన సర్వేను రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పరిశీలించారుఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు బూత్ లెవల్ ఏజెంట్లు ఇంటింటికి వెళ్లి నిర్వహిస్తున్న సర్వే తీరును ఎమ్మెల్యే పరిశీలించి అవసరమైన సూచనలు చేశారుఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవడంతో పాటు వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే



సకాలంలో సరిచేసుకోవాలనిప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించి కోరిన వివరాలను అందించాలని విజ్ఞప్తి చేశారు.

## అమ్మ జన్మనిస్తే

# వైద్యులు పునర్జన్మనిస్తారు

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్**

**చర్ల : వాస్తవం**



ప్రాణాలను కాపాడటమే పరమ ధ్యేయంగా, వైద్యాన్ని కేవలం వృత్తిగా కాకుండా మానవత్వానికి ప్రతీకగా భావిస్తూ నిస్వార్థ సేవలందిస్తున్న ప్రతి వైద్యుడికి హృదయపూర్వక వందనాలు అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు.జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆయన చర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేశారు."అమ్మ జన్మనిస్తే..వైద్యులు పునర్జన్మనిస్తారు.రోగికి ఆశను,కుటుంబానికి ధైర్యాన్ని, సమాజానికి ఆరోగ్యాన్ని అందించే ప్రతి వైద్యుడు నిజమైన సేవామూర్తి.ప్రతి చిరునవ్వు వెనుక వారి సేవ ఉంది.ప్రతి ప్రాణం వెనుక వారి త్యాగం ఉంది" అని ఆయన కొనియాడారు. సమాజ ఆరోగ్య సంరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సేవామూర్తులైన వైద్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.వైద్యులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా లాంటి విపత్కర సమయాల్లో అందించిన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు.

# నిఘా నేత్రాల నీడలో నర్సయపల్లి గ్రామం

**వంద మంది పోలీసుల పని**
**ఒక సిసి కెమెరా చేస్తుంది..ఏసీపీ**
**సర్పంచ్ శనిగరం సత్యనారాయణ**
**చొరవపై గ్రామస్తుల హర్షం**
**దాతలను ఘనంగా సత్కరించిన..**
**ఏసీపీ ఎస్ సదానందం**

**వాస్తవం : మద్దూరు**

మండల పరిధిలోని నర్సయపల్లి గ్రామంలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడంలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన 12 నిఘా నేత్రాలను బుధవారం హుస్నాబాద్ ఏసీపీ సదానందం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు శనిగరం సత్యనారాయణ,చేర్యాల సీఐ రమేష్ నాయక్,మద్దూరు ఎస్ఐ ఎండి ఆసిఫ్‌లతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి ఈ కెమెరాలను అందుబాటులోకి తెచ్చారు. గ్రామాన్ని సురక్షితంగా మార్చాలనే సంకల్పంతో సర్పంచ్ శనిగరం సత్యనారాయణ ప్రత్యేక చొరవ తీసుకుని,గ్రామస్తులు మరియు దాతల ఆర్థిక సహకారంతో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు.?ఈ సందర్భంగా ఏసీపీ సదానందం మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో నేరాల నియంత్రణకు, నిందితులను త్వరగా పట్టుకోవడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు.వంద మంది పోలీసులు చేసే పనిని ఒకే ఒక్క సీసీ కెమెరా సమర్థవంతంగా చేస్తుంది.వీటి ఏర్పాటుతో గ్రామంలో నేరాలు పూర్తిగా అదుపులోకి వస్తాయి. ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా ప్రశాంతంగా జీవించవచ్చు అని అన్నారు.గ్రామ భద్రత కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న సర్పంచ్ శనిగరం సత్యనారాయణను, ఇందుకు సహకరించిన దాతలను,గ్రామస్తులను ఏసీపీ ప్రత్యేకంగా అభినందించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామంలో దొంగతనాలు,అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట పడుతుందని స్థానికులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.గ్రామంలో కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సాయం అందించిన దాతలు పోలోజు రోహిణి-జానకి రాములు, బొడిగం శ్రీనివాస్ గౌడ్, రేషన్ డీలర్ మద్దూరు మహమ్మద్ బాదల్, మహమద్ పాషా (మదినా ట్రేడర్స్--చేర్యాల), గోలి మంజుల--శ్రీనివాస్, గోలి రాధిక--అమర్‌నాథ్‌లను ఏసీపీ సదానందం శాలువాలు, ఖండువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంతెన భరత్ రెడ్డి,వార్డు సభ్యులు పోతుగంటి విజయ, ముస్తాల గీత, దొప్ప కిషన్, తుమ్మల శ్రీను, పంచాయతీ కార్యదర్శి పి. భాస్కర్, అంగన్వాడీ టీచర్ సునీత, ఆశా వర్కర్లు రజిత, రేణుక, మహిళా సంఘం సీఏలు రేణుక, స్రవంతి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.





# అర్హులైన కార్మికులందరికీ చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**సిఐటియు పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ డిమాండ్**



**వాస్తవం : సిరిసిల్ల**

చేనేత జౌళి శాఖ కార్డులు లేనటువంటి అర్హులైన కార్మికులం దరికీ వెంటనే గుర్తింపు కార్డులు అందించాలని బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో చేనేత జౌళి శాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి ఏడీకి వినతిపత్రంతో పాటుగా కార్మికుల వ్యక్తిగత దరఖాస్తు ఫారాలను అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ..పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమ మరియు అనుబంధ పరిశ్రమలలో పనిచేస్తున్న చాలామంది కార్మికులకు చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు లేకపోవడం వలన ప్రభుత్వం చేనేత కార్మికులకు అందిస్తున్న చేనేత పెన్షన్ కు అర్హులైనప్పటికీ అనర్హులుగా మిగిలిపోతున్నారన్నారు.చేనేత జౌళి శాఖ కార్డులు లేనటువంటి అర్హులైన కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని గతంలో అనేకసార్లు సంబంధిత అధికారులకు,ప్రజా ప్రతినిధులకు తెలియజేసినప్పటికీ గుర్తింపు కార్డులు ఇవ్వడంలేదని మండిపడ్డారు.అర్హులైనటువంటి కార్మికులందరికీ చేనేత జౌళి శాఖ కార్డులు ఇప్పించడంలో భాగంగా సిఐటియు పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు లేనటువంటి కార్మికుల నుండి వ్యక్తిగత దరఖాస్తులు తీసుకొని ఈరోజు ఏడి కి అందించడం జరిగిందన్నారు.సంబంధిత చేనేత జౌళి శాఖ అధికారులు అర్హులైన కార్మికులందరికీ 15 రోజుల వరకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిరిమల్ల సత్యం, బెజుగం సురేష్, బాస శ్రీధర్, స్వర్గం చంద్రశేఖర్, సందుపట్ల పోచమల్లు, అక్రమ్, శ్రీనివాస్, ప్రకాష్, రాకేష్, కార్మికులు పాల్గొన్నారు.

## మల్కపల్లి గ్రామంలో

# ఆదివాసి విద్యార్థి సంఘం ఎన్నికలు



**వాస్తవం : కాసిపేట**

మండలం, మల్కె పల్లి గ్రామం నందు,ఆదివాసి విద్యార్థి సంఘం మండల కమిటీని అన్ని విద్యార్థి తెగల సమక్షంలో ఎన్నిక జరపగా మండల అధ్యక్షులుగా పెంద్రం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా ఆత్రం భీంరావుని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు ఆడ జంగు,తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పెంద్రం.హనుమంతు, వర్కింగ్ ప్రెసిడెంట్,మెస్రం.రంజి త్, ఉపాధ్యక్షులు,నవనందుల వరప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొడప అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు సీడం. గణపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చెయ్యాలి

**జనసేన పార్టీ మండలాధ్యక్షులు గంట లక్ష్మణ్**




**వాస్తవం : తిరుమలగిరి**

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుచేయ్యకపోవడం పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని జనసేనా పార్టీ తిరుమలగిరి మండలాధ్యక్షులు గంట లక్ష్మణ్ అన్నారు. జిల్లా అధ్యక్షులు మేకల సతీష్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నాడు మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలో కి వచ్చి మూడేళ్ళ గడిచినా హామీలన్నీ ఉత్తమాటలుగానే ఉన్నాయని ఎద్దేవా చేసారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ మహిళకు గృహలక్ష్మి పథకం పేరున 2500 ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. వయో వృద్ధులకు పిక్షన్ 4000 ఇస్తామని ఆశచూపి ఉసురు తీసిందన్నారు. పెళ్లి చేసుకునే ప్రతి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి పేరున లక్షా నూట పదహారు రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని నమ్మించి ఆడబిడ్డల గొంతుకోసింది ఈ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కాదా.!అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లను తిరుమగిరి మండలంలో అడపాదడప ఇస్తూ మునిసిపాలిటీ పరిధిలో మాత్రం ఇప్పటివరకు ముగ్గుపోసిన దాఖ లాల్లేవని మండిపడ్డారు. ఒకనాయకుడిచ్చిన లిస్టు మరొక నాయకుడికి నచ్చదు అందరికీ నచ్చిన లిస్టు పెద్దసారుకు నచ్చదు. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు ఇబ్బందులు తప్పట్లేవన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయని యెడల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆధ్వర్యంలో ఇండ్లు లేని పేదల పక్షాన నిలబడి దర్నాలు రాస్తారోకోలు నిర్వహింస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో మద్దెల దీప్, అల్లే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ,అసాంఘిక

# కార్యకలాపాలను అరికడతాం

**ఎస్ఐ బి జగదీశ్వర్**




**వాస్తవం : చిగురుమామిడి**

నేరాలను నియంత్రణ,అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని నిర్మూలిస్తామని చిగురుమామిడి ఎస్ఐ బి జగదీశ్వర్ తెలిపారు.గత నెల 28వ తేదీ ఆదివారం రోజున చిగురుమామిడి ఎస్ఐగా జగదీశ్వర్ విధులు చేపట్టారు.మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపన,వివో నూతన భవనాల ప్రారంభాలు ఉండడంతో చిగురుమామిడి ఎస్ఐగా జగదీశ్వర్ హడావిడిగా బాధ్యతలు చేపట్టారు. కాగా బుధవారం చిగురుమామిడి పోలీసు స్టేషనులో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ జగదీశ్వర్ మాట్లాడుతూ మండల ప్రజలు ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థకు సహకరించాలన్నారు.గ్రామాల్లో యువత మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులపై దృష్టి సారించాలన్నారు.మండలంలో ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదన్నారు.మండలంలో బెల్ట్ షాపులు,మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై దృష్టిసారిస్తామన్నారు.వివిధ గ్రామాలను కలుపుతూ నూతనంగా బీటీ,తారు రోడ్ల నిర్మాణం జరిగినందున ట్రాక్టర్ల యజమానులు కేజీ వీల్స్ ను రోడ్లపై నడపకూడదన్నారు.గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకున్నా ప్రజలు తమకు ఫిర్యాదు చేయాలన్నారు.శాంతి భద్రతల పరిరక్షణ సహకరించాలన్నారు.

# ప్రజలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**హుస్నాబాద్ ఏసిపి సదానందం**

**వాస్తవం : హుస్నాబాద్**



ప్రజలు అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, వ్యక్తుల కదలికలు గమనించిన వెంటనే నిర్ధారణకు వచ్చి డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సిద్దిపేట సీపీ రశ్మీ పెరుమాళ్ చేపట్టిన సిద్దిపేట సురక్షనేత్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం అక్కన్నపేట మండలం రామవరం లో ఏర్పాటుచేసిన 10 నూతన సీసీ కెమెరాలను అక్కన్నపేట ఎస్సై ప్రశాంత్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏసీపీ సదానందం మాట్లాడుతూ... శాంతి భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాలు పని చేస్తాయని, నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కాబట్టి ప్రజలు అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి అనుమానాస్పద కదలికలు కలిగినా వెంటనే నిర్ధారణకు వచ్చి డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. సురక్ష నేత్ర కార్యక్రమం ద్వారా కాలనీలు, ప్రధాన కూడళ్ళు, గ్రామాల్లో నిరంతర నిఘా కొనసాగించబడుతుందని చెప్పారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోలేని గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. తద్వారా గ్రామాల్లో దొంగతనాలు, అపరిచిత వ్యక్తుల కదలికలు అరికట్టడానికి ఇవి ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాధికారిగా మొండయ్య

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారిగా ఎం మొండయ్యను నియమించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారిగా విధులు నిర్వర్తించిన బొల్లం జగన్మోహన్ రెడ్డి పదవి విరమణ పొందగా ఆయన స్థానంలో మొండయ్యను నియమించారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# సొంతింటి కలల సాకారం సర్కార్ లక్ష్యం

### ఎమ్మెల్యే కవ్వంపల్లి

**శంకరపట్నం : వాస్తవం**

సత్యనారాయణనిరుపేద సొంతింటి కలలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం నగర పాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలో అల్గునూరులో తాళ్లపల్లి లాస్య--రమేశ్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలపడంతోపాటు కొత్తింట్లో వారు సుఖసంతోషాలతో జీవనం సాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పక్కా ఇల్లు కోసం ఎదురుచూస్తున్న పేదల ఆశలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. నిజమైన అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్ల మంజూరు చేపడుతున్నామని, పేదలు గౌరవప్రదమైన జీవితం గడపాలంటే సొంత ఇల్లు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది లక్ష్మినారాయణ రెడ్డి, గోపు మల్లారెడ్డి, కంది పెద్ద అశోక్ రెడ్డి, కంది చిన్న అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెళ్లిళ్లకు హాజరు జమ్మికుంట పట్టణంలోని పి.వి.ఆర్ గార్డెన్స్ లో జరిగిన ఐఏఎస్ అధికారి దొడ్డె ఆంజనేయులు సోదరుని కుమార్తె వివాహానికి టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులపై అక్షితలు వేసి శుభాశీస్సులు అందజేశారు. అనంతరం శంకరపట్నం మండల కేంద్రంలోని మాధవ సాయి గార్డెన్స్ లో జరిగిన చింతలపల్లి గ్రామానికి చెందిన బొంతల సమ్మయ్య-స్వరూప దంపతుల కుమారుడు లక్ష్మణ్ కుమార్-సంధ్యల వివాహానికి ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, పార్టీ నాయకులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, గోపు మల్లారెడ్డి, గొట్టె మధు, షారుక్, తదితరులు పాల్గొన్నారు.





## పెండింగ్లో ఉన్న ఇళ్ల పట్టాలను తక్షణమే పంపిణీ చేయాలి

### పుస్తకాల నర్సింగ్ రావు

**వాస్తవం : రాజేంద్రనగర్**

పెండింగ్లో ఉన్న ఇళ్ల పట్టాలను తక్షణమే అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, టీ. రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని నిరుపేదలకు ఇంటి స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయం ముందు సిపిఐ నాయకులు ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవోకు సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. సిపిఐ మండల కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సింగ్ రావు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో పేదలకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని విస్మరించిందన్నారు. సొంతింటి కల తో వేలాది నిరుపేద కుటుంబాలు ఏళ్ల తరబడి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నాయని తెలిపారు. అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. భూమిలేని పేదలకు వెంటనే ఇంటి స్థలాలు కేటాయించి పట్టాలు అందించాలన్నారు. పూర్తికాని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం తక్షణమే పూర్తి చేసి అర్హులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రజల న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.యాదగిరి,రియాజ్,చందు యాదవ్,నర్రగిరి,మల్లేష్, జే. ఆనంద్ గౌడ్, కే. లక్ష్మి, సుధాకర్ సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

### హత్యకు ఉపయోగించిన కత్తి స్వాధీనం



**వాస్తవం : కాటారం**

జయశంకర్ భూపాలపల్లిజిల్లా కాటారం మండలం ఇబ్రహీంపల్లి గ్రామంలో గత నెల 29న జరిగిన వివాహిత రాజమణి అలియాస్ రజిత హత్య కేసును పోలీసులు ఛేదించారు. కేసులో నిందితుడైన ఆమె భర్త మంతెన సత్యం (43)ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కాటారం డీఎస్పీ సూర్యనారాయణ తెలిపారు. డీఎస్పీ వివరాల ప్రకారం,మంతెనసత్యం, రాజమణి దంపతులకు 14 సంవత్సరాల క్రితం వివాహం కాగా,వారికి ఒక కుమార్తె,ఒక కుమారుడు ఉన్నారు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవని, తన భార్య ఇతరులతో సంబంధాలు పెట్టుకుని తనను దూరం పెడుతోందనే అనుమానంతో సత్యం తీవ్ర ఆగ్రహానికి గురై ఇంట్లో ఉన్న కత్తితో భార్య మెడపై దాడి చేసి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైంది. హత్య అనంతరం పరారీలో ఉన్న నిందితుడు,హత్యకు ఉపయోగించిన కత్తి, ఘటన సమయంలో ధరించిన దుస్తులను తీసుకుని పారిపోవడానికి బస్సు కోసం బయ్యారం వైపు నుంచి భూపాలపల్లి--కాటారం ప్రధాన రహదారి వద్దకు వస్తుండగా పోలీసులను గమనించి పరుగు తీశాడు. అప్రమత్తమైన కాటారం సీఐ నాగార్జునరావు,ఎస్ఐ శ్రీనివాస్,సిబ్బంది అతడిని వెంబడించి పట్టుకున్నారు. పంచుల సమక్షంలో హత్యకు ఉపయోగించిన కత్తి, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుని నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు డీఎస్పీ తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించిన కాటారం సీఐ నాగార్జునరావు,ఎస్ఐ శ్రీనివాస్‌తో పాటు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

**జెన్-జెడ్ బ్యాటరీ స్కూటీ, పులావ్ హట్‌ను ప్రారంభించిన**

# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**వాస్తవం : అమీన్‌పూర్**

పర్యావరణ కాలుష్యాన్ని నివారించే దిశగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డి పేట, ఇక్రిశాట్ కాలనీ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన 'జెన్-జెడ్ బ్యాటరీ స్కూటీ' షోరూం మరియు 'పులావ్ హట్' హోటళ్లను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి తో కలిసి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, "పర్యావరణ హితమైన బ్యాటరీ వాహనాలను ప్రోత్సహించేందుకు కేంద్రం అందిస్తున్న రాయితీలను ప్రజలు ఉపయోగించుకోవాలి. కొత్తగా ప్రారంభమైన ఈ బ్యాటరీ షోరూం అమీన్‌పూర్ పరిధిలో మంచి ఆదరణ పొందాలని కోరుకుంటున్నాను. అలాగే, కొత్తగా ప్రారంభించిన పులావ్ హట్ హోటల్ యాజమాన్యం రుచికరమైన భోజనాన్ని అందిస్తూ, వ్యాపారంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ ప్రాంతంలో ఇటువంటి ఆధునిక వ్యాపార సంస్థలు రావడం శుభపరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొల్లూరి చంద్రకళ గోపాల్,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నందారం రమేష్ గౌడ్, ఐలాపూర్ నర్సింగ్ రావు,స్థానిక నాయకులు, వ్యాపారులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వీబీజీ ఆర్ఏఎంజీ రద్దు చేయాలి

**ఉపాధి హామీ పాత పద్ధతే కొనసాగాలి**

**చర్ల మేజర్ పంచాయతీ ఈవోకు వినతిపత్రం ఇచ్చిన కార్మిక రైతు సంఘాల నేతలు**

**చర్ల - వాస్తవం**



వీబీజీ ఆర్ఏఎంజీ చట్టాన్ని రద్దుచేసి,ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలో పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చర్లలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నేతలు నిరసన తెలిపారు.రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా జిల్లా సహాయ కార్యదర్శి బందెల చంటి, రైతు సంఘం నేత నల్లగట్ల నరసింహామూర్తి ఆధ్వర్యంలో మేజర్ పంచాయతీ ఈవోకు వినతిపత్రం అందజేశారు."రెక్కాడితేగాని డొక్కాడని పేదలకు ఉపాధి హామీనే ఆధారం. కేంద్రం వీబీజీ ఆర్ఏఎంజీ పేరుతో 40% కేంద్రం, 60% రాష్ట్రం నిధులు భరించాలని నిబంధన పెట్టి అన్యాయం చేస్తోంది. 125 రోజుల పనికి ?3.5 లక్షల కోట్లు ఇవ్వాల్సి ఉండగా కేవలం 95 వేల కోట్లే కేటాయించింది" అని బందెల చంటి విమర్శించారు.డిమాండ్లు: వీబీజీ ఆర్ఏఎంజీ రద్దు, రోజు కూలీ 600, 200 పనిదినాలు, 15 రోజుల్లో కూలీ చెల్లింపు, రెండు ఫోటోల పద్ధతి రద్దు, పని ప్రదేశాల్లో టెంట్లు, మెడికల్ కిట్లు. కార్యక్రమంలో శ్యామల వెంకటేశ్వర్లు, లాలయ్యతో పాటు వందలాది కూలీలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఆవశ్యకం

**సీఐ ముత్తు యాదవ్**




**వాస్తవం : రాజేంద్రనగర్**

నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలపై అవగాహన అత్యంత ఆవశ్యకమని రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ ముత్తు యాదవ్ అన్నారు.బుధవారం సీఐ ఆధ్వర్యంలో ప్రేమావతి పేట్ గ్రామంలోని జై భీమ్ జై రామ్ సంఘంలో స్థానిక ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.80% సైబర్ నేరాలు మొబైల్ ఫోన్ల ద్వారానే జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు మొబైల్ ఫోన్ల వాడకంలో జాగ్రత్త వహించాలని సూచించారు.ఫోన్ల మెసేజ్ లో వచ్చే అనుమానాస్పద లింకులపై స్పందించకూడదని చెప్పారు. లోన్ యాప్ ల పేరుతో జరిగే మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ముఖ్యంగా వ్యాపారస్తులు, విద్యార్థులు తమ వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో వ్యక్తపరచవద్దని తద్వారా జరిగే మోసాలను స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి, సంఘం అధ్యక్షుడు గోల్కొండ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల కాడి సూర్యం, ఉపేందర్, లేవీరాజ్, చంద్రశేఖర్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా విద్యాధికారి డాక్టర్ బొల్లం జగన్మోహన్ రెడ్డి

# ఉద్యోగ విరమణ సన్మానమహోత్సవం

**వాస్తవం : సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యాయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి డాక్టర్ బొల్లం జగన్మోహన్ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్కె కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.జిల్లాలోని 25 ఉపాధ్యాయ సంఘాలు ఐక్యవేదికగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఐక్యవేదిక కన్వీనర్ లకవత్ మోతీలాల్, కో-కన్వీనర్లు విక్కుర్తి లక్ష్మీనారాయణ, మార్వాడి గంగరాజులు మాట్లాడుతూ,డాక్టర్ జగన్మోహన్ రెడ్డి విద్యారంగంలో 32 సంవత్సరాలపాటు విశిష్ట సేవలు అందించారని కొనియాడారు.తన ఉద్యోగ జీవితాన్ని డైట్ లెక్చరర్‌గా ప్రారంభించి,ఎందరో విద్యార్థులు, శిక్షణార్థి ఉపాధ్యాయులకు నాణ్యమైన విద్యాబోధన అందించి ఉత్తమ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దారని తెలిపారు.అనంతరం డిప్యూటీ జిల్లా విద్యాధికారిగా, జగిత్యాల జిల్లా విద్యాధికారిగా, చివరకు రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టి అన్ని హోదాల్లో సమర్థవంతమైన పరిపాలన అందించారని పేర్కొన్నారు.ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, సమయపాలన, వృత్తి నిబద్ధత, ప్రభుత్వ నిబంధనల పట్ల అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా విద్యాధికారి పదవికి ప్రత్యేక గౌరవం తీసుకువచ్చారని కొనియాడారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాలను అనుసరిస్తూ విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన అధికారిగా డాక్టర్ జగన్మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందుతున్న డాక్టర్‌జగన్మోహన్ రెడ్డికి ఘన సన్మానం నిర్వహించి,శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి, వారి భావి జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండి ఉండాలని ఆకాంక్షిస్తూహృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని 25 ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర నాయకులు, 13 మండలాల విద్యాధికారులు,జిల్లా విద్యాధికారి కార్యాలయ సిబ్బంది, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, సుమారు 200 మంది ఉపాధ్యాయులు పాల్గొని డాక్టర్ జగన్మోహన్ రెడ్డిని సన్మానించారు.

## ప్రముఖ ఒగ్గు కళాకారుడు

## మృతి పట్ల సంతాపం తెలిపిన కళాకారులు



**వాస్తవం : గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొళ్ళమద్ది గ్రామ నివాసి ప్రముఖ ఒగ్గు కళాకారుడు వనమా రాజయ్య మృతి పట్ల వారి స్వగ్రామంలోని ఇంటి వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం టి. యు.యఫ్ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి, జన సమితి రాష్ట్ర కమిటీ నాయకులు బొజ్జ కనకయ్య, ఉత్తర తెలంగాణ కళాకారుల కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు, రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షులు ప్రముఖ ఒగ్గు కళాకారులు సుద్దాల దేవయ్య తో పాటు వారి కుటుంబ సభ్యులు భార్య కనకవ్వ, కుమారుడు శ్రీకాంత్,కోడలు లాస్య,కూతురు ప్రవంతి,అల్లుడు దేవరాజు, తమ్ముళ్లు వనమా ఎల్లయ్య, లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరిక దృఢత్వం,మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి



**సీఐ శ్రీనివాస్**

**శంకరపట్నం : వాస్తవం**



క్రీడలు మనిషి జీవితంలో ఎంతో ముఖ్యమైనవని, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని హుజురాబాద్ రూరల్ సిఐ వి.శ్రీనివాస్ అన్నారు.శంకరపట్నం మండలంలోని ఎరడపల్లి గ్రామంలో బుధవారం యువత అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువతకు వాలీబాల్, క్రికెట్ కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని, ఇవి యువత భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, ముఖ్యంగా మొబైల్ ఫోన్లను అధికంగా ఉపయోగించడం మానుకుని బయట ఆటలు ఆడడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.శారీరకంగా చురుకుగా ఉండడం ద్వారా మానసికప్రశాంతత కలుగుతుందని వివరించారు. యువత గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని,ప్రతి యువకుడు సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు రావాలని, మంచి విద్యను అభ్యసించి సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.గ్రామ అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని, యువతే దేశ భవిష్యత్తు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజిత అశోక్, ఎస్సై శేఖర్ రెడ్డి, గ్రామ యువకులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకు సర్ దరఖాస్తు ఫారాలను

# అందజేసిన మాగంటి సునీత



**వాస్తవం జూబ్లీహిల్స్**

గత నెల 25వ తారీకు (2026) భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కంటెస్టెండ్ ఎమ్మెల్యే అభ్యర్థిని మాగంటి సునీత పిలుపునిచ్చారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని యూసఫ్ గూడ డివిజన్ పరిధిలో ని ఎల్ .ఎన్. నగర్ లో అర్హులైన ప్రతి ఒక్కరికి సర్ దరఖాస్తు ఫారాలను బి.ఎల్.ఓ, తో పాటు బి .ఎల్.ఎ. ల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో యూసఫ్ గూడా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మహిళ నాయకురాళ్ళు,కార్యకర్తలు మాగంటి సునీత వెంట ఉన్నారు.

# వి బి జి రాంజీ పథకాన్ని రద్దుచేయాలి

## సీఐటీయూ నిరసన

**హత్నూర : వాస్తవం**

హత్నూర మండలంలోని వివిధ గ్రామాల్లోఈ సందర్భంగా సీఐటీయూ మండల నాయకులు శేఖర్ హత్నూర మండలంలోని సిరిపురం.తెల్ల రాళ్ల తండా.గోవిందరాజు పల్లి. లింగాపూర్.చీక మద్దూర్.కొన్యాల.మాదారం.పన్యాల్. నవపేట్.హత్నూర.దేవులపల్లి. కాసాల.దౌల్తాబాద్. వివిధ గ్రామాలలో మోడీ ప్రభుత్వం జీ రాంజీ పేరుతో ఉపాధి హామీ పేరును మార్చి నూతనంగా తీసుకురావడం జరిగిందని దీనిని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం 60 శాతం నిధుల కేటాయించడాన్ని బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా ముఖ్యమంత్రులు కూడా వ్యతిరేకిస్తున్నారు మన రాష్ట్రంలో ఈ చట్టం అమలు అయితే సుమారు 12 నుంచి 15 వేల కోట్లు నిధులు అవసరం ఉపాధి హామీకే పెట్టాల్సి ఉంటుందని దాని వల్ల మిగతా సంక్షేమ కార్యక్రమాలు ఆటంకం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం దేశంలోని ఆర్థిక మాధ్యం సంక్షోభంలో ఉన్న పరిస్థితులు దాపురించి ఉన్నాయి ఇలాంటి సమయంలో గ్రామీణ వ్యవసాయ కూలీలకు నూతనంగా చట్టాలు




చేస్తూ సవరణలు చేసి ఇబ్బందులకు గురిచేస్తుంది ఫోటో క్యాప్సూరింగ్ వల్ల ఉపాధి హామీ కూలీలు ఇప్పటికే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయిలో ప్రజాసంఘాలుగా వెళ్లి తెలుసుకోవడం జరిగిందన్నారు. కొత్త విద్యుత్ సవర్ణ బిల్లు తీసుకురావడం వల్ల స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రమాదం ఉందని ఇప్పటికే యూపీ లాంటి రాష్ట్రాల్లో ఆ మీటర్లను జనం పగలగొడుతున్నారని గుర్తు చేశారు కార్మికుల హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్లను తీసుకు రావడానికి కూడా ఆయన తీవ్రంగా ఎక్కించారు విత్తన సవరణ బిల్లు ఈ నాలుగు చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ షబ్బీర్ వీరేశం నర్సింలు మంగ ప్రశాంతి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో సాగు సంక్షోభం

## గత 12 ఏండ్లలో ఈసారే జూన్‌లో అతి తక్కువ వర్షపాతం

### జూలైలోనూ నిరాశే

### 25 శాతం తగ్గిన పంటల సాగు

### 315 జిల్లాలకు వర్షాభావ ముప్పు

### అన్నదాతల్లో ఆందోళన



**న్యూఢిల్లీ:** భారత వాతావరణ శాఖ ప్రకారం.. దేశంలో గత 12 ఏండ్లలో అత్యంత పొడి జూన్ నెలగా ఈ ఏడాది నమోదైనది. అలాగే 1901లో దేశ వ్యాప్త వర్షపాత రికార్డులు ప్రారంభమైనప్పటి నుంచి ఇది ఐదవ అత్యం త పొడి జూన్ నెలగా నిలిచింది. భారత వాతావరణ శాఖ జూలైలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. ఇది ఈ ఏడాది పంటలు విత్తే ప్రక్రియ పురోగతిపై ఆందోళనలు పెంచుతున్నది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం వేసవి పంటలు సాగు చేసిన విస్తీర్ణం 2025 ఇదే కాలంతో పోలిస్తే దాదాపు 23 శాతం తగ్గింది. అలాగే వరినాట్లు పావు వంతు తగ్గాయి. పంటలు విత్తడానికి మిలియన్ల మంది రైతులు సీజనల్ రుతుపవనాలపైనే ఆధారపడుతారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం జూన్ 30 నాటికి రైతులు 18.27 మిలియన్ హెక్టార్లలో వేసవి పంటలు వేశారు. గత ఏడాది ఇదేకాలంలో ఇది 23.65 మిలియన్ హెక్టార్లుగా ఉన్నది. భారతదేశంలోని ప్రధాన పంటలు నైరుతి రుతుపవనాలపైనే ఎక్కువగా ఆధారపడతాయి. ఇది సాధారణంగా భారతదేశ వార్షిక వర్షపాతంలో 70 శాతం అందిస్తుంది. ఈ సంవత్సరం రుతుపవనాల రాక మూడు రోజులు ఆలస్యమైంది. పశ్చిమ భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో రుతుపవనాల పురోగతి సుమారు రెండు వారాలపాటు మందగించింది. దీనివల్ల అనేక వ్యవసాయ ప్రాంతాల్లో పొలం దున్నడం, విత్తడం ఆలస్యమైంది. వరినాట్లు మరింత తీవ్రంగా మందగించాయి. ఈ సీజన్‌లో రైతులు ఇప్పటి వరకు 2.58 మిలియన్ హెక్టార్లలో వరి వేశారు. అంతకుముందు ఏడాది ఇది 3.44 మిలియన్ హెక్టార్లుగా ఉన్నది. దేశంలో నికర సాగుభూమిలో దాదాపు సగానికి పైగా ప్రాంతానికి ఎటువంటి నిశ్చితమైన నీటి పారుదల వసతి లేదు. ఆ భూములు పూర్తిగా వర్షపాతంపైనే ఆధారపడి ఉన్నాయి. అందుకే మిలియన్ల మంది రైతులకు రుతుపవనాల సమయం, విస్తృతి చాలా కీలకం. రుతుపవనాలు బలహీనంగా ఉండటం వల్ల దేశీయంగా నూనెగింజల ఉత్పత్తి కూడా తగ్గుతుందని, దీనివల్ల దిగుమతి చేసుకొనే వంట నూనెలపై దేశం ఆధారపడుతుందని నిపుణులు చెప్తున్నారు. అయితే పంట కోతలపై దీని తుది ప్రభావం ఎలా ఉంటుందనేది ఇంకా అస్పష్టంగానే ఉన్నది. రుతుపవనాల కాలం సెప్టెంబర్ వరకు కొనసాగుతుంది. కాబట్టి వర్షపాతం పుంజుకోవడానికి, ఆలస్యమైన విత్తే ప్రక్రియను రైతులు భర్తీ చేయడానికి ఇంకా సమయం ఉన్నది.

**1901 తర్వాత ఐదో అత్యంత పొడి జూన్..**

జూన్ వర్షపాతం దీర్ఘకాలిక సగటులో 92 శాతం ఉంటుందని ఐఎండీ అంచ నా వేయగా, ఆ అంచనా కంటే 39.8 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. భారతదేశానికి 1901 తర్వాత ఇది ఐదవ అత్యంత పొడి జూన్. 12 ఏండ్లలో అత్యంత పొడి జూన్ అని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర చెప్పారు. కేవలం 1905, 1926, 2009, 2014లో మాత్రమే జూన్ నెలలు ఇంతకంటే పొడిగా ఉన్నాయి. ఇప్పుడు అందరి దృష్టి భారతదేశ రుతుపవనాల కాలంలో అత్యంత తడి నెల అయిన జూలైపై మళ్లింది. సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే ముప్పు ఉన్న 315 జిల్లాలను అధికారులు గుర్తించారని, స్వల్పకాలిక పంటలు, తక్కువ నీటి వినియోగం రకాలు, బలమైన నీటి సంరక్షణతో కూడిన అత్యవసర ప్రణాళికలను సిద్ధం చేసినట్టు వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ చెప్పారు.

# 'మీ పదవి మరికొన్ని నెలలు మాత్రమే'

## సీఎం రేవంత్‌పై బీజేపీ నేత ఘాటు వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, జులై 1:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను రేవంత్ ఎగతాళి చేయడంపై ఆ పార్టీ జాతీయ ప్రతినిధి ప్రేమ్ శుక్లా మండి పడ్డారు. 'మీ రోజులు దగ్గరపడ్డాయి' అంటూ హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌తో తెలంగాణను పోల్చడంపై తెలంగాణ సీఎంకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ నేతల అహంకారం, చంచల రాజకీయం త్వరలోనే కుప్పకూలుతుందని.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాజయం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి అహంకారానికి త్వరలోనే తెరపడనుందన్నారు.గతంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే ఇప్పుడు కాంగ్రెస్‌కు పడుతుందని ప్రేమ్ శుక్లా హెచ్చరించారు. 'రేవంత్ రెడ్డి.. కళ్లు తెరిచి చూడండి.. 22 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ. 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం. రేవంత్ రెడ్డి పదవి మరికొన్ని నెలలు మాత్రమే.. మీ రోజులు దగ్గరపడ్డాయి' అంటూ బీజేపీ నేత ప్రేమ్ శుక్లా ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# పదమూడేళ్ల బాలికపై 30మంది సామూహిక అత్యాచారం

## నిందితులకు చెందిన నాలుగు హోటళ్లు కూల్చివేత

**న్యూఢిల్లీ:** రాజస్థాన్‌లో దారుణం జరిగింది. పదమూడేళ్ల బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. దాదాపు 30 మంది వరకు అత్యాచారం, లైంగికదాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నిందితులకు సంబంధించిన నాలుగు హోటళ్లను అధికారులు కూల్చేశారు. రాజస్థాన్‌లోని, శ్రీగంగానగర్‌కు చెందిన పదమూడేళ్ల బాలిక జూన్ 18న కిడ్నాప్‌నకు గురైంది. బాలికను స్థానిక రిక్షా కార్మికుడు ఎత్తుకెళ్లి ఒక హోటల్ నిర్వాహకుడికి ఇచ్చేశాడు. ఆ హోటల్ ఓనర్ బాలికపై హోటల్‌లో అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఇతర హోటళ్లకు కూడా బాలికను తీసుకెళ్లాడు. అలా, నాలుగు హోటళ్లలో చిన్నారిపై అత్యాచారం, లైంగికదాడి జరిగింది. దాదాపు ఐదు రోజులపాటు బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. వివిధ హోటళ్లలో మొత్తం 30 మంది వరకు ఈ దారుణానికి ఒడిగట్టారు. దీంతో బాలిక నొప్పితో ఇబ్బంది పడుతూ, ఏడుస్తుంటే తనకు ఆల్కహాల్ తాగించి, మరీ లైంగిక దాడి చేశారు. ఈ దాడిలో నాలుగు లేదా అంతకుమించి హోటల్స్ ఓనర్స్ ప్రధాన పాత్ర పోషించారు. అంతేకాకుండా ఈ లైంగికదాడిని దాచిపెట్టే ప్రయత్నం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. నలుగురు ప్రధాన నిందితులకు సంబంధించిన నాలుగు హోటళ్లను బుధవారం బుల్డోజర్లతో కూల్చేశారు. ఈ ఘటనలో ఇప్పటివరకు మొత్తం 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. మిగతావారి కోసం గాలిస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హరిశంకర్ తెలిపారు. ఈ అత్యాచారంపై స్థానికుల్లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ భారీ ఎత్తున నిరసనలు చేస్తున్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో

# ప్రజలు సహకరించాలి

### వరంగల్ నూతన సీపీ ఎన్. శ్వేతా రెడ్డి

### సన్ ప్రీత్ సింగ్ నుండి బాధ్యతల స్వీకరణ



**వాస్తవం,హనుమకొండ, జూలై 1:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్య మని, ఇందుకు ప్రజలందరి సహకారం ఎంతో అవసరమని వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి తెలిపారు.బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్య తలు స్వీకరించిన ఆమె, ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సాయుధ పోలీసులు నూతన కమిషనర్‌కు వందన సమర్ప ణ చేశారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన డీసీపీలు, ఏసీపీ లు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది నూతన పోలీస్ కమిష నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, నోట్‌బుక్‌లను సీపీకి అందజేసి అభినం దనలు తెలియజేసారు.అనంతరం సిపి మాట్లాడుతూ.. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందిం చేందుకు కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సమన్వయంతో కృషి చే యాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించే విధంగా పోలీ సింగ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తామని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# వైద్యులను సన్మానించిన

## ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్



**వాస్తవం, గోదావరిఖని, జులై,01**

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సిమ్స్ మెడికల్ కాలేజీ యాజమాన్యం ఆహ్వానం మేరకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న వైద్యులను శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, వారి అంకితభావం సమాజానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.

## కుటుంబ వ్యవస్థలో

# వేగంగా మార్పులు - కొత్త సవాళ్లు



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

**భారతీయ** సమాజానికి కుటుంబ వ్యవస్థ వేల సంవత్సరాలుగా ప్రధాన బలంగా నిలిచింది. వ్యక్తి జననం నుంచి జీవితాంతం వరకు కుటుంబమే అతనికి తొలి పాఠశాల, తొలి రక్షణ వ్యవస్థ, తొలి సామాజిక సంస్థ. సంప్రదాయాలు, సంస్కృతి, విలువలు, ఆర్థిక భద్రత, సామాజిక బాధ్యతలు అన్నీ కుటుంబ వ్యవస్థ ద్వారానే తరతరాలకు చేరాయి. అయితే గత ఏడు దశాబ్దాల్లో భారతదేశంలో చోటుచేసుకున్న పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, విద్యా విస్తరణ, మహిళల ఉపాధి, సమాచార సాంకేతిక విప్లవం, జనాభా మార్పులు కుటుంబ వ్యవస్థ స్వరూపాన్నే గణనీయంగా మార్చేశాయి. ఈ మార్పును కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నంగా కాకుండా, మారుతున్న సామాజిక-ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా జరిగిన పరిణామంగా చూడాలి.స్వాతంత్య్రం వచ్చిన సమయంలో భారతదేశం ప్రధానంగా వ్యవసాయ ఆధారిత సమాజం. ఉమ్మడి కుటుంబాలు, భూమి ఆధారిత జీవన విధానం, అధిక సంతానం, కుటుంబ సభ్యులందరూ కలిసి పని చేయడం సాధారణంగా ఉండేది. కుటుంబం ఉత్పత్తి కేంద్రంగా పనిచేసేది. వ్యవసాయం, కుటుంబ వృత్తులు, చేతివృత్తులు అన్నీ కుటుంబ సభ్యుల సమిష్టి కృషిపైనే ఆధారపడి ఉండేవి.కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారింది. ఉద్యోగాల కోసం గ్రామాల నుంచి పట్టణాలకు, దేశం నుంచి విదేశాలకు వలసలు పెరిగాయి. కుటుంబ సభ్యులు వేర్వేరు ప్రాంతాల్లో పనిచేస్తూ సంపాదిస్తున్నారు. కుటుంబం ఇప్పుడు ఉత్పత్తి కేంద్రం కాకుండా వినియోగ కేంద్రంగా మారింది. ఈ మార్పు వల్ల చిన్న కుటుంబాల సంఖ్య వేగంగా పెరిగింది. ఉమ్మడి కుటుంబాలు పూర్తిగా అంతరించిపోలేదు కానీ వాటి ప్రాధాన్యం గణనీయంగా తగ్గింది. భారతదేశ జనాభా గణాంకాలు కూడా ఈ మార్పును స్పష్టంగా తెలియజేస్తున్నాయి. 1951లో ఒక మహిళ సగటున దాదాపు ఆరు మంది పిల్లలకు జన్మనిస్తే, ప్రస్తుతం ఆ సంఖ్య ఇద్దరు పిల్లలకు చేరువైంది. జాతీయ స్థాయిలో సంతానోత్పత్తి రేటు భర్తీ స్థాయి (రీ ప్లేస్ మెంట్ లెవెల్ ) కంటే దిగువకు చేరుకోవడం భారత జనాభా చరిత్రలో అత్యంత కీలకమైన మార్పు. దీనివల్ల భవిష్యత్తులో జనాభా పెరుగుదల మందగిస్తుంది. చిన్న కుటుంబాలు మరింత పెరుగుతాయి. అదే సమయంలో వృద్ధుల జనాభా కూడా వేగంగా పెరుగుతుంది.గృహాల పరిమాణం తగ్గడం మరో ప్రధాన పరిణామం. ఒకప్పుడు ఒకే ఇంట్లో మూడు లేదా నాలుగు తరాలు కలిసి జీవించేవి. ఇప్పుడు తల్లిదండ్రులు, ఒకటి లేదా ఇద్దరు పిల్లలతో కూడిన చిన్న కుటుంబాలు సాధారణమయ్యాయి. కుటుంబ సభ్యుల సంఖ్య తగ్గినా మొత్తం గృహాల సంఖ్య మాత్రం పెరుగుతోంది. దీనికి కారణం పెద్ద కుటుంబాలు అనేక చిన్న కుటుంబాలుగా విడిపోవడమే.మహిళల జీవితాల్లో గత కొన్ని దశాబ్దాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. విద్య, ఉపాధి, ఆస్తి హక్కులు, ఆర్థిక స్వావలంబన పెరిగాయి. అయితే మరోవైపు ఉద్యోగ బాధ్యతలతో పాటు ఇంటి పనులన్నీ నిర్వహించాల్సిన "ద్వంద్వ భారం" ఇప్పటికీ మహిళలపైనే ఎక్కువగా ఉంది. చట్టపరంగా సమాన హక్కులు ఉన్నప్పటికీ, కుటుంబ నిర్ణయాలు, ఆస్తి పంపకం, వరకట్నం వంటి అంశాల్లో ఇంకా అసమానతలు కొనసాగుతున్నాయి.వివాహ వ్యవస్థలో కూడా గణనీయమైన మార్పులు కనిపిస్తున్నాయి. బాల్య వివాహాలు గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గాయి. చదువు, ఉద్యోగాలు, కెరీర్ అవకాశాల వల్ల వివాహ వయస్సు పెరుగుతోంది. అయినప్పటికీ వివాహం ఇప్పటికీ భారతీయ సమాజంలో అత్యంత బలమైన సామాజిక సంస్థగానే కొనసాగుతోంది. పాశ్చాత్య దేశాల్లో కనిపించే సహజీవనం లేదా వివాహేతర కుటుంబ వ్యవస్థలు భారతదేశంలో ఇంకా పరిమితంగానే ఉన్నాయి.అయితే వివాహ వ్యవస్థతో ముడిపడి ఉన్న ఆర్థిక భారం మాత్రం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా వరకట్నం, ఆడంబరమైన పెళ్లిళ్లు, బంగారం, ఖరీదైన విందులు, సామాజిక ప్రతిష్ఠ కోసం చేసే అధిక ఖర్చులు లక్షలాది కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఒక వివాహం కోసం సంవత్సరాల పొదుపు ఖర్చు చేయడం, అప్పులు చేయడం ఇప్పటికీ కొనసాగుతోంది. పెళ్లి అనేది ఆనంద వేడుక కంటే సామాజిక ప్రతిష్ఠ ప్రదర్శనగా మారుతున్న ధోరణి కూడా ఆందోళన కలిగిస్తోంది.భారతీయ కుటుంబ వ్యవస్థ ఎదుర్కొంటున్న మరో ప్రధాన సమస్య లింగ అసమానత. వైద్య సాంకేతికత అభివృద్ధి, కుమారుడిపై సామాజిక మొగ్గు, వరకట్నం వంటి కారణాల వల్ల కొన్ని ప్రాంతాల్లో ఆడ శిశువుల సంఖ్య తగ్గింది. గత రెండు దశాబ్దాల్లో ఈ పరిస్థితి కొంత మెరుగుపడుతున్నప్పటికీ, లింగ సమానత్వం ఇంకా పూర్తిగా సాధించలేకపోయాం. మహిళలపై వివక్ష కేవలం పేదరికంతోనే సంబంధం కలిగి ఉండదని, సామాజిక భావజాలంతో కూడా ముడిపడి ఉందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి.భారతదేశానికి ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభా ఉంది. 16 నుంచి 34 సంవత్సరాల మధ్య వయస్సు గల కోట్లాది యువత దేశ ఆర్థికాభివృద్ధికి గొప్ప అవకాశాన్ని కల్పిస్తోంది. దీనినే "జనాభా డివిడెండ్" అంటారు. అయితే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సేవలు తప్పనిసరి. లేకపోతే ఇదే యువ జనాభా భవిష్యత్తులో నిరుద్యోగం, సామాజిక అసంతృప్తి, ఆర్థిక భారంగా మారే ప్రమాదం ఉంది.ఇక రాబోయే రెండు దశాబ్దాల్లో భారతీయ కుటుంబ వ్యవస్థ మరింత కొత్త సవాళ్లను ఎదుర్కోనుంది. వృద్ధుల సంఖ్య వేగంగా పెరగనుంది. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో వృద్ధుల సంరక్షణ సులభంగా జరిగేది. ఇప్పుడు చిన్న కుటుంబాల వల్ల ఆ బాధ్యత కొద్ది మంది సభ్యులపై పడుతోంది. ముఖ్యంగా ఉద్యోగాలు చేసే మహిళలపై పిల్లల సంరక్షణతో పాటు వృద్ధుల సంరక్షణ భారం కూడా పెరిగే అవకాశం ఉంది.వివాహ వయస్సు మరింత పెరగడం, కొందరు వివాహం చేసుకోకుండా ఉండటం, ఒంటరిగా నివసించే వారి సంఖ్య పెరగడం వంటి ధోరణులు కూడా భవిష్యత్తులో మరింత స్పష్టంగా కనిపించ వచ్చు. అలాగే గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు, విదేశాలకు వలసలు పెరగడం వల్ల కుటుంబ సభ్యులు భౌగోళికంగా దూరమవుతున్నారు. దీని వల్ల కుటుంబ బంధాలు కొత్త రూపాన్ని సంతరించుకుంటున్నాయి.భారతీయ కుటుంబ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న ఈ మార్పులను కేవలం సంప్రదాయాల పతనంగా చూడడం సరైంది కాదు. ఇవి సమాజంలో జరుగుతున్న ఆర్థిక, జనాభా, సాంకేతిక, విద్యా మార్పుల సహజ పరిణామాలు. అయితే ఈ మార్పులతో పాటు పెరుగుతున్న అసమానతలు, వరకట్నం, లింగ వివక్ష, మహిళలపై ద్వంద్వ భారం, వృద్ధుల సంరక్షణ వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయడం కూడా ప్రమాదకరం.ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి చట్టాలు మాత్రమే సరిపోవు. మహిళల ఆర్థిక సాధికారత, సమాన ఆస్తి హక్కుల అమలు, నాణ్యమైన ప్రభుత్వ విద్య, యువతకు ఉపాధి, సామాజిక భద్రతా వ్యవస్థలు, వృద్ధుల సంక్షేమం, వరకట్న వ్యతిరేక సామాజిక ఉద్యమాలు, కుటుంబ విలువలపై అవగాహన వంటి బహుముఖ చర్యలు అవసరం. మొత్తంగా చూస్తే భారతీయ కుటుంబ వ్యవస్థ అంతరించిపోవడం లేదు; కొత్త పరిస్థితులకు అనుగుణంగా తనను తాను పునర్నిర్మించుకుంటోంది. కుటుంబ నిర్మాణం మారవచ్చు, జీవనశైలి మారవచ్చు, కానీ కుటుంబం అనే సామాజిక సంస్థ ప్రాధాన్యం తగ్గదు. అయితే సమానత్వం, పరస్పర గౌరవం, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, బాధ్యతాయుతమైన కుటుంబ విలువలను బలోపేతం చేసినప్పుడే ఈ మార్పులు భారత సమాజ అభివృద్ధికి నిజమైన బలంగా మారతాయి.



**సమాజంలో జరుగుతున్న ఆర్థిక, జనాభా, సాంకేతిక, విద్యా మార్పుల సహజ పరిణామాలు. అయితే ఈ మార్పులతో పాటు పెరుగుతున్న అసమానతలు, వరకట్నం, లింగ వివక్ష, మహిళలపై ద్వంద్వ భారం, వృద్ధుల సంరక్షణ వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయడం కూడా ప్రమాదకరం.ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి చట్టాలు మాత్రమే సరిపోవు.**

## అక్షరాల అడ్రస్ ఏది?

# తెలంగాణ పల్లెల్లో మూతపడుతున్న జ్ఞాన దీపాలు!



డా. సూర్యదేవర రామకృష్ణ
9490754169

**గ్రామంలో** ఒక చిన్న గది. తెల్లవారుజామునే ఆ ఇరుకు గది తలుపులు బార్లా తెరుచుకునేవి. లోపల పాత చెక్క బీరువాల్లో నీటుగా అమర్చిన పుస్తకాలు వాటి వాసన పల్లె జనానికి ఒక వ్యసనం. తెల్లారక ముందే న్యూస్‌పేపర్లు చదవడానికి బారులు తీరిన పెద్దమనుషులు, కెరీర్ స్వప్నాలతో ఉద్యోగ పరీక్షలకు సిద్ధమవుతున్న ఉత్సాహవంతులైన యువకులు, చందమామ, బాలమిత్ర కథల పుస్తకాల కోసం ఆత్రంగా ఎదురుచూసే అమాయకపు పిల్లలు ఇది కొన్ని దశాబ్దాల క్రితం వరకు తెలంగాణలోని అలిసిపోని పల్లెల్లో కనిపించే ఒక అందమైన, అక్షరమయ దృశ్యం. కానీ, కాలం మారింది. ఈ రోజు అదే గ్రామాల్లోకి అడుగు పెడితే, ఆ చైతన్య దీపమైన గ్రంథాలయం ఉన్న భవనం మూతపడి కనిపిస్తుంది. శిథిలమై వెక్కిరిస్తుంది. లేదా వేరే అవసరాలకు, రాజకీయ పైరవీలకు వాడబడుతూ మూగబోయి ఉంటుంది. గ్రామీణ తెలంగాణలో ప్రజా గ్రంథాలయాలు క్రమంగా కనుమరుగవుతున్న కఠోర వాస్తవం నేడు ప్రతి అక్షర ప్రేమికుడిని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

### ఆ నాడు... ఉద్యమాల ఊపిరి!

తెలంగాణ మట్టిలో ప్రజా గ్రంథాలయాల చరిత్ర కేవలం పుస్తకాల సేకరణ కాదు, అది ఒక వీరోచిత విప్లవం. నిజాం నిరంకుశ పాలనలో సాంస్కృతిక, సాహిత్య చైతన్యాన్ని రగిల్చేందుకు, బానిసత్వపు సంకెళ్లను తెంచేందుకు కొమర్రాజు లక్ష్మణరావు వంటి మహనీయులు గ్రంథాలయ ఉద్యమానికి నాంది పలికారు. తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణ కోసం, అణగారిన ప్రజల్లో అక్షరాస్యతను ఆయుధంగా మార్చేందుకు గ్రామగ్రామాన జ్ఞాన నిలయాలు స్థాపించబడ్డాయి. స్వాతంత్య్రానంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రంథాలయ చట్టం తీసుకువచ్చి, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల ద్వారా గ్రంథాలయ సెస్సు వసూలు చేసి నిధులు సమకూర్చే ఒక అద్భుతమైన వ్యవస్థను ఏర్పాటు చేసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత కూడా ఈ వ్యవస్థ కాగితాలపై కొనసాగినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం దాని ప్రాధాన్యత, ప్రాభవం దారుణంగా తగ్గుతూ వచ్చాయి.ఒకప్పుడు గ్రామ గ్రంథాలయం కేవలం పుస్తకాలు చదివే నాలుగు గోడల స్థలం మాత్రమే కాదు, అది ఒక సామాజిక చైతన్య కేంద్రం. ఉదయం పూట వార్తాపత్రికల చుట్టూ చేరి అంతర్జాతీయ రాజకీయాల నుండి స్థానిక పంచాయితీ వరకు వేడివేడి చర్చలు జరిగేవి. యువకులకు పోటీ పరీక్షల తయారీకి ఇదే ఏకైక ఆశ్రయం. వృద్ధులకు కాలక్షేపానికి ప్రశాంతమైన నిలయం, విద్యార్థులకు సిలబస్ దాటిన లోకాన్ని పరిచయం చేసే రిఫరెన్స్ పుస్తకాలకు నిధి ఈ గ్రంథాలయాలే.

### ఈ నాడు... శిథిలమైన నిశ్శబ్దం!

కానీ నేడు, కాల గమనంలో గ్రామీణ తెలంగాణలోని అనేక గ్రంథాలయాలు నిర్జీవంగా, నిర్వేదంగా మారిపోయాయి. చాలా గ్రామాల్లో ఇవి దెయ్యాల కొంపలను తలపిస్తున్నాయి. కప్పులు కురుస్తూ పుస్తకాలను తడిపేస్తున్నాయి, కిటికీలు విరిగిపోయి గాలికి కొట్టుకుంటున్నాయి, అమూల్యమైన పుస్తకాల అరలపై దట్టమైన దుమ్ము పేరుకుపోయింది. కొన్నిచోట్ల గ్రామ పెద్దల నిర్లక్ష్యం వల్ల గ్రంథాలయ భవనాలను గోదాములుగా, పశువుల కొట్టాలుగా, లేదా ఇతర ప్రభుత్వ తాత్కాలిక కార్యాలయాలుగా మార్చేశారు. మరికొన్ని గ్రామాల్లో అసలు గ్రంథపాలకుడు (లైబ్రేరియన్) పోస్టే ఖాళీగా ఉండి, ఉదయం పూట ఆ తలుపులు తెరిచే నాథుడే కరువయ్యాడు.కొత్త పుస్తకాలు, సమకాలీన పత్రికలు రాకపోవడం ఈ వ్యవస్థకు పట్టిన మరో పెద్ద రోగం. చాలా గ్రంథాలయాల్లో దశాబ్దాల కిందటి పాత పుస్తకాలే ఇంకా వెక్కిరిస్తున్నాయి. నిధుల కొరత అనే సాకుతో కొత్త ప్రచురణలు కొనుగోలు చేయడం ఆపేశారు. ప్రజల నుండి గ్రంథాలయ సెస్సు ద్వారా వసూలయ్యే కోట్ల రూపాయల ఆదాయం సక్రమంగా గ్రంథాలయాల ఆధునీకరణకు చేరడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సిబ్బంది కొరత, ఉన్న అరకొర సిబ్బందికి జీతాల చెల్లింపులో నెలల తరబడి జాప్యం వంటి అంతర్గత సమస్యలు కూడా ఈ వ్యవస్థను లోపల నుండి దారుణంగా నిర్వీర్యం చేస్తున్నాయి.

### మారుతున్న అలవాట్లు... తరుగుతున్న పాఠకులు:

నిజమే, ఒకప్పుడు ఉదయం, సాయంత్రం పాఠకులతో రద్దీగా, కోలాహలంగా ఉండే గ్రంథాలయాలు ఇప్పుడు రోజంతా వెలవెలబోతున్నాయి. కొన్ని గ్రామాల్లో వారానికి ఒకరిద్దరు ముసలివారు తప్ప లైబ్రరీ వైపు కన్నెత్తి చూసేవారే లేరంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే, డిజిటల్ యుగంలో చదివే అలవాటు పూర్తిగా చచ్చిపోలేదని సామాజిక నిపుణులు బల్లగుద్ది చెబుతున్నారు. యువతకు కేవలం ప్లాట్‌ఫారమ్ మారింది.నేటి తరం ట్రెండ్‌కు తగ్గట్టుగా సరైన వాతావరణం, ఆధునిక సదుపాయాలు కల్పిస్తే యువత ఖచ్చితంగా తిరిగి గ్రంథాలయాల వైపు మళ్లుతుంది. ఉచిత వైఫై సదుపాయం, ఈ-బుక్స్ లభించే డిజిటల్ లైబ్రరీలు, ఏసీ రీడింగ్ రూమ్‌లు, పోటీ పరీక్షల ప్రత్యేక విభాగాలు వంటివి ఏర్పాటు చేస్తే, నేటి తరం యువతకు ఇవి మళ్లీ హాట్ స్పాట్లుగా మారుతాయి.

### నష్టపోతున్నది ఎవరు?

గ్రంథాలయాల మూసివేత వల్ల సమాజంలో ఒక వర్గం తీవ్రంగా దెబ్బతింటోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన, దళిత, గిరిజన కుటుంబాలకు చెందిన విద్యార్థులే ఎక్కువగా ఈ ఉచిత ప్రజా గ్రంథాలయాలపై ఆధారపడతారు. వేల రూపాయల ఫీజులు ఉండే ప్రైవేటు కోచింగ్ సెంటర్లు, వేల రూపాయల విలువైన రిఫరెన్స్ పుస్తకాలు కొనుగోలు చేసే స్తోమత లేని పేద విద్యార్థులకు ఈ లైబ్రరీలే ఏకైక శరణాలయం. ఇవి మూతపడితే భవిష్యత్తు నష్టపోయేది వీరే.



పోటీ పరీక్షల ద్వారా ఉద్యోగాలు సాధించి, తమ పేదరికాన్ని జయించాలనుకునే గ్రామీణ యువత ఆశలపై ఇది కోలుకోలేని దెబ్బ.గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలు మూతపడటం వల్ల సమాజంపై, ముఖ్యంగా నిరుపేద విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఖరీదైన పుస్తకాలు కొనే స్తోమత లేని పేద పిల్లలు విద్యావకాశాలను కోల్పోయి చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, ఒకప్పుడు గ్రామాల్లో సామాజిక చైతన్యాన్ని రగిల్చిన ఈ కేంద్రాలు మృగ్యమవడంతో, ఆరోగ్యకరమైన చర్చల స్థానంలో విద్వేషాలు, అనవసర రాజకీయాలు చోటుచేసుకుంటున్నాయి. అన్నింటికంటే విచారకరమైన విషయం ఏమిటంటే, బాల్యంలోనే పుస్తకాలతో పరిచయం లేకపోవడం వల్ల నేటి తరం పిల్లలు చిన్న వయసులోనే స్మార్ట్‌ఫోన్ల వ్యసనానికి బానిసలుగా మారుతున్నారు. ఇది భావితరాల ఆలోచనా శక్తిని దెబ్బతీసే ఒక తీవ్రమైన సామాజిక సంక్షోభం.

### పునరుజ్జీవన మార్గాలు : అక్షరానికి మళ్లీ ప్రాణం పోద్దాం!

గ్రామీణ గ్రంథాలయాలను కేవలం భవనాలుగా చూడకుండా, వాటిని తిరిగి బలోపేతం చేయాలంటే ప్రభుత్వం, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద శక్తులు చేతులు కలపాలి. మొదటగా, మున్సిపాలిటీలు, పంచాయితీల నుండి వచ్చే గ్రంథాలయ సెస్సు నిధులు ఎటు పోతున్నాయో ఆడిట్ జరగాలి. ఆ నిధులు సకాలంలో గ్రంథాలయాల ఖాతాల్లో పడాలి.ఖాళీగా ఉన్న లైబ్రేరియన్ పోస్టులను వెంటనే భర్తీ చేసి, వారికి గౌరవప్రదమైన వేతనాలు ఇవ్వాలి. ప్రతి గ్రంథాలయంలో కనీస సదుపాయాలైన విద్యుత్, ఫర్నిచర్, తాగునీరు, పరిశుభ్రమైన టాయిలెట్లు కల్పించాలి. గ్రంథాలయాలను స్కూళ్లు, కాలేజీలతో లింక్ చేయాలి. స్థానిక యువజన సంఘాలు, ఎన్ఆర్ఐల భాగస్వామ్యంతో పుస్తక విరాళాల ఉత్సవాలు, రచయితలతో ముఖాముఖిలు నిర్వహిస్తే పల్లెల్లో మళ్లీ అక్షర చైతన్యం వెల్లివిరుస్తుంది.

**ముగింపు :** గ్రంథాలయం అంటే కేవలం పుస్తకాలు పేర్చి ఉంచే శ్మశానం లాంటి గది కాదు అది ఒక సమాజపు ఆలోచనా కర్మాగారం, జ్ఞాన దీపం. గ్రామీణ తెలంగాణలో ఈ దీపాలు ఒక్కొక్కటిగా ఆరిపోతుండటం కేవలం నిధుల కొరత సమస్య మాత్రమే కాదు, అది మన భావితరాల విజ్ఞాన హక్కును కాలరాయడమే. నేటి యువతకు పుస్తకం చదివే అలవాటు దూరమైతే, రేపటి మన సమాజం విచక్షణను, ఆలోచనా పరిపక్వత ను కోల్పోయి అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. కాబట్టి, గ్రామీణ ప్రజా గ్రంథాలయాల పునరుద్ధరణ కేవలం ఏదో ఒక ప్రభుత్వ శాఖ బాధ్యత కాదు, అది అక్షరం ముక్క వచ్చిన ప్రతి ఒక్క పౌరుడి నైతిక బాధ్య త. మన మూలాలను, మన మాతృభాషను, మన సం స్కృతీ జ్ఞాన సంపదను కాపాడుకోవాలంటే ఈ జ్ఞాన గుడులకు తిరిగి జీవం పోయాల్సిన సమయం ఆసన్న మైంది. అక్షరాన్ని బతికిద్దాం పల్లెను గెలిపిద్దాం!

# అసలు కాంగ్రెసోళ్లకు మొండి'చేయి'

**ఇట్లయితే మళ్లీ గెల్చుడు కష్టమే**

**సీఎం రేవంత్ ఏకపక్ష నిర్ణయాలు**

**మండిపడుతున్న నేతలు**

**తాజాగా కాంగ్రెస్‌లో గుట్ట చిచ్చు**

**యాదగిరి గుట్ట పాలకమండలి నిర్ణయంపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫైర్**

**రాజగోపాల్ అభిప్రాయంలోనే మెజార్టీ నేతలు**

**కర్నాటక మాదిరి తెలంగాణలో సీఎం మార్పు నినాదం**

**అధిష్టాన తప్పుడు నిర్ణయాలతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గల్లంతే**

**ఇప్పటికైనా మేల్కోకపోతే హస్తవ్యస్తమే**



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో కాంగ్రెస్‌లో అసమ్మతి జ్వాలలు అంటుకుంటున్నాయి. సీఎం రేవంత్‌కు టీపీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వడమే సరియైన నిర్ణయం కాదని నాడు చాలా మంది కాంగ్రెస్ నేతలు తప్పుపట్టారు. ఎందుకంటే ఆయన కాంగ్రెస్ వాది కాదని,ఆయనకు కాంగ్రెస్ సిద్ధాంతాలు ఉండవని కేవలం రాజ కీయ కోణమే ఆయనలో ఉంటుందని వాదించినవారు చాలామంది ఉన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీతో ఆయనకు మేలు జరుగుతుందే తప్ప పార్టీకి నష్టమే జరుగుతుందని అప్పుడు ఆందోళన వ్యక్తం చేసినవారి వాదం ఇప్పుడు నిజమవుతున్నట్లుగానే పరిస్థితి ఉంది. మొదటి నుంచి రేవంత్ నిర్ణయాలు నిజమైన కాంగ్రెస్ వాదులకు నచ్చడం లేదు.ఆది నుంచి కాంగ్రెస్‌నే నమ్ముకున్న వారు క్రమక్రమంగా కనుమరుగవుతూ ఎన్నికల ముందు వచ్చినవారు, ఫార్టీ ఫిరాయింపులతో ఎమ్మెల్యేలుగా గట్టెక్కినవారిదే ఇప్పుడు పార్టీలో,ప్రభుత్వంలో రాజ్యంగా మారిందనే విమర్శలు అనేకం ఉన్నాయి. రేవంత్ వ్యవహార శైలిపైన రోజురోజుకు పార్టీలో అసమ్మతి రాజుకుంటోంది. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు, ఎప్పటి నుంచో జెండా మోసిన వారికి స్థానమే లేదని చాలామంది పార్టీ నేతలు, కార్యకర్తలు మండిపడుతున్నారు. కార్పొరేషన్ పదవులు,ఇతర నామినేటెడ్ పదవుల్లో కూడా పార్టీనే నమ్ముకున్న వారికి అన్యాయమే జరిగిందని ఆశావహులు రగిలిపోతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక అవమానాలు,ఒత్తిడిలు ఎదురైనా పార్టీ జెండా వీడకుండా మోసిన వారికి నేడు చోటే లేకుండా పోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వాస్తవానికి పదేండ్ల బీఆర్ఎస్ సర్కార్ ఓటమి తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీ కార్యకర్తలు,నేతలకు న్యాయం జరుగుతుందని అంతా ఆశించారు.కానీ వారి ఆశలు అడియాశలయ్యాయి.సీఎం రేవంత్ మొదటి నుంచి వలసవాదులను, ఫిరాయింపుదార్లనే ఎక్కువగా ప్రోత్సహిస్తున్నట్లుగా ఆరోపణలున్నాయి. తన స్వంత టీంని ఏర్పర్చుకోవడానికే రేవంత్ చేష్టలున్నాయనే గుసగుసలు ఉన్నాయి.అవసరం ఉన్నా లేకున్నా ఆంధ్రా కూటమి నేతలతో మితిమీరిన సంబంధాలు నెరుపుకుంటూ ఓ సామాజిక వర్గ కనుసన్నల్లోనే ఉంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఓపక్క తెలంగాణ వాదం మళ్ళీ ఊపందుకుంటుండగా రేవంత్ చేస్తున్న కొన్ని ఆంధ్ర అనుకూల చర్యలతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కొట్టుకుపోయే పరిస్థితి దాపురించిందనే ఆందోళన ఆ పార్టీనేతల్లో ఉంది.

ఇప్పుడు తాజాగా యాదగిరి గుట్ట పాలక మండలి నియామకం కాంగ్రెస్ పార్టీలో చిచ్చు రాజేసింది. అసలు కాంగ్రెస్, నకిలీ కాంగ్రెస్ అనే వాదం మరోమారు తెరమీదకి వచ్చింది. యాదాద్రి గుట్ట పాలకమండలి నియామక వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట దేవస్థాన ట్రస్ట్ బోర్డు, నూతన కార్యవర్గ ఏర్పాటుపై తనను సంప్రదించకపోవడం బాధాకరమని అన్నారు. మునుగోడు నియోజకవర్గం యాదాద్రి జిల్లాలోనే ఉన్నప్పటికీ తనకు కనీస సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారశైలి అస్సలు బాగోలేదని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఆయనకు షోఆఫ్స్ ఎక్కువయ్యాయని అన్నారు. నేను మునుగోడు ఎమ్మెల్యేను.. యాదాద్రి జిల్లాలోనే నా మునుగోడు నియోజకవర్గం ఉంటుంది.. అలాంటప్పుడు యాదగిరిగట్టు ధర్మకర్తల మండలి ఏర్పాటు చేసినప్పుడు నాకు కనీస సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వన్‌సైడ్ నిర్ణయమని.. ఇది కరెక్ట్ కాదని అన్నారు. సీనియర్ నేతను, ఎమ్మెల్యేను అయిన నాకే చెప్పకుంటే ఎలా అని నిలదీశారు. తనను సంప్రదించి ఉంటే.. నియోజకవర్గం నుంచి ఒక మెంబర్‌ను అయినా మండలిలో చేర్పించుకునేవాడిని అని తెలిపారు. ఇది చాలా దారుణమని అన్నారు. రేవంత్ రెడ్డి బిహేవియర్ ఇలా ఉంటే చాలా కష్టమని మండిపడ్డారు. చైర్మన్ విషయం మాట్లాడదలచుకోలేదు.. కానీ సభ్యుల విషయమైనా చెప్పాలి కదా అని ప్రశ్నించారు. వాళ్లకు ఆ మాత్రం ఇంగితజ్ఞానం లేదు.. ఖర్మఅంటూ మండిపడ్డారు.తనకు నచ్చకనే నల్లగొండలో ముఖ్యమంత్రి సభకు వెళ్లలేదని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. వాళ్ల వ్యవహారశైలి అస్సలు బాగోలేదు.. నాకు నచ్చడం లేదని చెప్పారు. అయినప్పటికీ ముఖ్యమంత్రికి రెగ్యులర్‌గా టచ్‌లో ఉన్నానని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని కూడా కలిశానని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలన్నింటిలోనూ చురుగ్గా పాల్గొంటున్నానని చెప్పారు. అలాంటప్పుడు తమకు కూడా యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డులో అవకాశం కల్పించి ఉంటే బాగుండేదని అన్నారు. కానీ దానిపై సమాచారమే ఇవ్వకపోవడం దారుణమని మండిపడ్డారు.ఈ సందర్భంగా పార్టీ వ్యవహార శైలిపైనా విమర్శలు గుప్పించారు. అందరూ సీనియర్ లీడర్సే ఉన్నారు.. పార్టీని ఎలా నడపాలి? నియామకాలు ఎలా చేయాలి? సీనియర్ లీడర్స్‌ను ఎలా గౌరవించాలో వారికి తెల్వదా అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో ఒరిజినల్ కాంగ్రెసోళ్లు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లోకి ఎక్కడెక్కడి నుంచో కొత్తవాళ్లు వచ్చారని తెలిపారు. అంతా వాళ్లదే నడుస్తుందని అన్నారు. ఒరిజినల్‌గా తెలంగాణ కోసం కొట్లాడినవాళ్లు అందరూ రోజురోజుకీ కనుమరగవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాజగోపాల్ రెడ్డి వాదంతో తాను ఏకీభవిస్తున్నట్లుగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అన్నారు.పాలక మండలి నియామక సందర్భంగా జిల్లా శాసనసభ్యులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో పాటు పార్టీ సీనియర్ నేతలను సంప్రదించి ఉంటే బాగుండేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేసినట్లుగా వార్తలు వస్తున్నాయి.వాస్తవానికి యాదగిరి గుట్ట పాలకమండలిలో కాంగ్రెస్ నాయకులకు కాకుండా ఎక్కడో అరువు తెచ్చుకున్న వారికి పదవులు ఇవ్వడం ఏంటి? అనే విమర్శ సర్వత్రా ఉంది. పాలక మండలి ఛైర్మేన్ నుంచి సభ్యుల దాకా పార్టీకి సంబంధం లేని వ్యక్తులకు ఇతర పార్టీ ప్రభావంలో ఉన్నవారికి కట్టబెట్టినట్లుగా రేవంత్‌పైన తీవ్ర విమర్శలున్నాయి. వాస్తవానికి సీఎం రేవంత్ ఒంటెత్తుపోకడలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు.దేవాదాయశాఖ మంత్రి లేనప్పుడే నియామక ప్రకటన చేయడం ఏంటనే ప్రశ్న ఉంది.అదీకాక పలు సందర్భాల్లో వివిధ మంత్రుల శాఖల నిర్ణయాలపై సంబంధిత మంత్రులకే తెలియకుండా రేవంత్ ప్రకటిస్తుండటం చూస్తున్నాం.కొన్ని మంత్రిత్వ శాఖలపై మంత్రులు కేవలం ఉత్సవ విగ్రహాలుగా ఉండే పరిస్థితి దాపురించిందని అంటున్నారు.ఇప్పుడు యాదగిరి గుట్ట విషంలో కూడా దేవాదాయశాఖ మంత్రికి పాలకమండలి నియామక విషయం తెలియలేదనే వార్తలు వస్తున్నాయి. సినిమాటోగ్రఫీ మంత్రి విషయంలో కూడా చాలా సందర్భాల్లో మంత్రికే తెలియకుండా టికెట్ల రేట్ల పెంపు తదితర నిర్ణయాలు ఉన్నాయని సంబంధిత మంత్రి చాలాసార్లు బహిరంగానే వాపోయిన విషయం చూశాం.మొత్తం మీద రేవంత్ వ్యవహారశైలిపైన రోజురోజుకు పార్టీలో అసమ్మతి పెరిగిపోతోంది.ఈ స్థాయి మీరిందంటే ఇక పార్టీలో అంతర్గతంగా ఉన్న సెగ మొత్తం పార్టీనే ముంచే ప్రమాదం ఉంది.ఇప్పటికైనా అధిష్టానం వెంటనే దిద్దుబాటు చర్యలకు పూనుకోవాలని పార్టీ నేతలు సూచిస్తున్నారు.మరి ఆ దిశగా పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందో లేక నాన్చివేత ధోరణితో ఉంటుందో చూడాలి.అసమ్మతిని కట్టడి చేసి పార్టీని గాడిన పెట్టకపోతే రానున్న రోజుల్లో బహిరంగ వేదికల మీదనే పార్టీ నేతలు కొట్టుకునే పరిస్థితి జరగబోయే పరిణామమే.ఇప్పటికే రేవంత్ సర్కార్‌పైన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది.ఆశించిన మేర ఆయన పాలన లేదని సర్వత్రా విమర్శలున్నాయి. సీఎంగా రేవంత్ కేవలం మాటలు తప్ప చేతలు ఉండటం లేదని పార్టీ నేతలే అంటున్నారు.మైకు దొరికితే మితిమీరిన ప్రసంగాలు..అదుపులేని విమర్శలు చేస్తుండటం పార్టీకి తీరని డ్యామేజ్ చేస్తోందని స్వంత పార్టీనేతలే అభిప్రాయపడుతున్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి ప్రధాన రేవంత్ తొందరపాటు నిర్ణయాలే కారణమంగా మారబోతున్నాయి. కర్నాటకలో సీఎం మార్పు తర్వాత తెలంగాణలో కూడా త్వరలోనే సీఎం మార్పు ఉండబోతుందనే ప్రచారం కూడా ఊపందుకున్నది. రేవంత్ ఒంటెద్దుపోకడలు ఇలానే ఉంటే ఈ వాదం మరింత బలంగా చొచ్చుకుపోయే పరిస్థితి ఉంటుంది.పార్టీ పైన స్వంత పార్టీ కార్యకర్తలు నేతలే మంచి అభిప్రాయం లేనప్పుడు ఇక పార్టీ వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఎలా గెలుపొందుతుంది.అదేవిధంగా ప్రభుత్వంపైన కూడా ప్రజల్లో సానుకూల భావన లేకుండా వ్యతిరేకత నానాటికి పెరిగిపోతుంటే ఇక వచ్చే ఎన్నికల్లో మళ్ళీ గెలుపొందేది మేమే...సీఎంగా నేనే ఉంటా అంటూ రేవంత్ చేస్తున్న నినాదాలు ఉత్తుత్తివేనని అర్థం చేసుకోవాలి.ఎందుకంటే స్వంత పార్టీలోనే అసమ్మతి,అసంతృప్తి ఉంది.పార్టీ మీద,ప్రభుత్వం మీద వ్యతిరేక ప్రచారం ప్రతిపక్షాల కన్నా స్వంత పార్టీ నేతలే చేయడం గమనార్హం.ఈ విషయాన్ని గమనించకుండా మళ్ళీ మేమే గెలుస్తాం..నేనే సీఎం అంటూ స్వంత డబ్బా కొట్టుకోవడం విచిత్రంగా ఉంది.మరో రెండేండ్లు అసమ్మతి లేకుండా సీఎం కుర్చీ మారకుండా పాలన చేయడమే రేవంత్‌కి సవాళ్లతో కూడుకున్న రాజకీయం. ఈ రాజకీయం నుంచి గట్టెక్కి తన కుర్చీని కాపాడుకునే విద్య రేవంత్‌కి బాగా ఎరుకే.అధిష్టానాన్ని ఎలా మెప్పించాలో అనే విషయం మీద ఆయన ఇప్పటికే పట్టుసాధించారు.అందుకే ఆయనలో ఈ ధీమా. ఓ వైపు బీసీలకే రాజ్యాధికారం అనే నినాదం ఉన్న సందర్భంలో కూడా మళ్ళీ నేనే సీఎం అనే నినాదాన్ని బహిరంగంగా రేవంత్ చేయగలుగుతున్నారంటే అది అధిష్టానం దగ్గర ఆయన సాధించుకున్న పట్టుకావచ్చు.

రాష్ట్రంలో పార్టీ ఎక్కడికపోతే మాకేంటి? క్షేత్రస్థాయిలో పరిస్థితులను పట్టించుకోకుండా తెలివి తక్కువ నిర్ణయాలు తీసుకోవడంలో కాంగ్రెస్ అధిష్టానంని మించిన పార్టీ మరొకటి ఉండదు. ఓ పక్క పార్టీ కాలిపోతున్నా మంటలు ఆర్పే ప్రయత్నం చేయకుండా అంతా అయిపోయాక ఫైరింజన్‌ని పంపిస్తా అనే రాజకీయమే కాంగ్రెస్ పెద్దలు చేస్తారని ఎప్పుడునుంచో ఆరోపణ ఉంది.ఇలాంటి నాన్చివేత ధోరణి, తప్పుడు నిర్ణయాలతోనే నేడు కాంగ్రెస్ పార్టీ పతనం అంచున ఉందంటారు. అన్ని రాష్ట్రాల్లో అధికారం కోల్పోయి నిస్తేజంగా ఉన్నప్పుడు దక్షిణాది రాష్ట్రాలైన కర్నాటక,తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టి జీవం పోశారు.అయితే సీఎంల ఎంపిక విషయంలో పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాలతో కర్నాటకలో పార్టీలో అసమ్మతి ప్రబలి సీఎం కుర్చీ మార్పు జరిగింది.ఇక అదే తోవలో తెలంగాణలో పరిస్థితిలు ఉన్నాయి. జనాల్లో, పార్టీలో పూర్తిగా విశ్వాసం కోల్పోయి పరిస్థితులు చేయిదాటిపోయే దాకా అధిష్టానం వేసి చూస్తే రేపటి రోజున కర్నాటక,తెలంగాణలో మిగిలేది శూన్యమే.ఇప్పటికే ఈ రాష్ట్రాలపైన కమలనాథులు టార్గెట్‌గా పెట్టుకున్నారు.ఎత్తులు..పొత్తులు..జిత్తులతో ఈ రాష్ట్రాలను కైవసం చేసుకోవడానికి కాపుకాచుకుని ఉన్నారు.ఈ నేపథ్యంలో అంతర్గత కుమ్ములాటలు, ఒంటెత్తుపోకడలు,తప్పుడు నిర్ణయాలు ఇలానే కొనసాగితే కాంగ్రెస్ మళ్ళీ గెలుపు ఆశలు గల్లంతే.

......................

మానసాని కృష్ణా రెడ్డి
9618616110
8074124190